పెళ్లి తరువాత కూడా గ్లామర్‌తో రెచ్చగొడుతున్న శోభిత
8 లో..

తెలుగు దినపత్రిక
RNI APTEL/1999/00110
# కబురు
KABURU TELUGU DAILY

సంపుటి : 23 సంచిక : 44 | మంగళవారం జనవరి 28 2025 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5

ఇదండీ..కబురు..




మన సీఎం గ్రేట్ గురూ, మనకు బర్డెన్ తగ్గించాడు.. మనం కట్టాల్సిన ఇంటిపన్ను మన అమ్మల పింఛన్ డబ్బుల నుంచి తీసేసుకున్నాడు.. ఛీర్స్

మీ పథకాలకు మీరు ఏమైనా పేర్లు పెట్టుకోండి..

## కానీ కేంద్ర పథకాల పేర్లు మార్చితే ఊరుకోం


- కేంద్రం ఇచ్చే పథకాలకు ప్రధాని మోదీ ఫొటో ఎందుకు పెట్టరు
- ప్రజలను మాయచేస్తున్న రేవంత్‌రెడ్డి

– బండిసంజయ్



**కబురు,హైదరాబాద్ జనవరి 27:**
మీ పథకాలకు ఏమైనా పేర్లు పెట్టుకోండి.. కానీ కేంద్ర పథకాలకు పేర్లు మార్చితే ఊరుకోమని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర సంక్షేమ పథకాల పేర్లను మార్చితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, గరీబ్ కళ్యాణ్ యోజన వంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం లేకుండా కేంద్రమే నేరుగా ప్రజలకే అందిస్తుందన్నారు. పరిస్థితి అంత వరకు తీసుకురావొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాల అమలు విషయంలో పేదలకు ఎట్టి పరిస్థితిల్లోనూ తాము అన్యాయం చేయబోమని స్పష్టం చేశారు. ప్రజలందరికీ ఉచితంగా బియ్యం కేంద్రమే ఇస్తోంది కదా… గరీబ్ కళ్యాణ్ యోజన అని పేరు పెడితే తప్పేంది? ప్రధాని ఫోటో ఎందుకు పెట్టరు అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఖర్చయ్యే సంక్షేమ పథకాలకు ఎవరి పేరు పెట్టుకున్నా తమకు అభ్యంతరం లేదని.. కాంగ్రెస్‌కు నచ్చితే ఒసామా బిన్ లాడెన్, దావూద్ ఇబ్రహీం పేర్లు పెట్టుకున్నా అభ్యంతరం లేదంటూ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. అభివృద్ధి విషయంలో కేంద్రం పూర్తిగా సహకరిస్తోందన్నారు. గత 10 ఏళ్లలో రూ.12 లక్షల కోట్లకుపైగా కేంద్రం ఖర్చు చేసిందని తెలిపారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే అని స్పష్టం చేశారు. రైతు భరోసా, కమ్యూనిటీ హాల్, స్మశాన వాటిక, వీధి దీపాలు, రోడ్ల పైసలన్నీ కేంద్ర ప్రభుత్వానివే అని చెప్పుకొచ్చారు. ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేనేలేదన్నారు. "మండలానికి ఒక గ్రామంలోనే నాలుగు పథకాలకు ఎంపిక చేసి లబ్ది చేయడమేంది? మిగిలిన గ్రామాల ప్రజలు కాంగ్రెస్‌కు ఓట్లేయలేదా? రాష్ట్ర ప్రజలకు ఇంత దుర్మార్గంగా చీటింగ్ చేస్తారా? రాష్ట్ర ప్రజలందరికీ లబ్ది చేకూరుస్తామని చెప్పి మండలానికి ఒక గ్రామానికి లబ్ది చేకూర్చడం నీచం. కాంగ్రెస్ నేతల జేబుల నుంచి రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఖర్చు చేస్తున్నారా?

మిగతాద్ది 2 లో



తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రికార్డు

## ఒకే రోజు నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభం


- 6,15,677 మంది అర్హులకు లబ్ది
- రైతు భరోసా, ఆత్మీయ భరోసాకు రూ. 579 కోట్లు విడుదల


2 లో

**కబురు,హైదరాబాద్ జనవరి 27:**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మరో రికార్డు నెలకొల్పింది. ఒకే రోజు నాలుగు సంక్షేమ పథకాలను విజయవంతంగా ప్రారంభించటంతో పాటు.. అక్కడికక్కడే 6,15,677 మంది అర్హులకు లబ్ది కల్పించింది. అదే రోజున రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఆర్థికశాఖ రూ. 579 కోట్లు విడుదల చేసింది. లక్షలాది మంది రైతులు, వ్యవసాయ కూలీల కుటుంబాల్లో ఈ నిధులు జమ కావటంతో రాష్ట్రమంతటా ఆనందం వెల్లివిరిసింది. రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ప్రకటించిన విధంగానే ప్రజా పాలనలో నాలుగు సంక్షేమ పథకాలు విజయవంతంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజునే లక్షలాది మంది ఈ సంక్షేమ పథకాలను అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఎంపిక చేసిన 563 గ్రామాల్లో ఈ పథకాలను ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించింది.ఆయా గ్రామాల్లో ఉన్న రైతులకు రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఆర్థిక సాయాన్ని అప్పటికప్పుడే వారి ఖాతాల్లో జమ చేసింది. దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేసింది.

## మౌని అమావాస్య ఎందుకంత విశిష్టమైనది?

### పురాణాల్లో ఏముంది..



ఉత్తరప్రదేశ్ ప్రయాగ్ రాజ్ లో కుంభమేళా జరుగుతుంది. జనవరి 29 మౌని అమావాస్య పుణ్య తిథి. మౌని అమావాస్య నాడు పుణ్య నదుల్లో స్నానం చేసి దానం చేయడం వల్ల పుణ్య ఫలితాలు లభిస్తాయి. ఆ రోజు ప్రత్యేకత ఏంటి ఎందుకు పుణ్య స్నానాలు చేయాలి.. పురాణాల్లో ఏముంది.. పండితులు ఏం చెబుతున్నారు.. మౌని అమావాస్య రోజున గంగానది స్నానం చేయడం ఎందుకు అంత ముఖ్యమైనది.. దీని వెనుక ఉన్న కథ ఏమిటో తెలుసుకుందాం. . .
మౌని అమావాస్య రోజున జరిగే మహా కుంభమేళా అమృత స్నానం సందర్భంగా ప్రయాగ్‌రాజ్‌లో భక్తులు ఇబ్బంది పడకుండా స్నానమాచరించేందుకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. మౌని అమావాస్య రోజున కుంభమేళా సందర్భంగా ప్రయాగ్‌రాజ్‌లో జనసమూహం , ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నిర్వహించడానికి సమగ్ర చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వం తెలిపింది.
హిందూ మతంలో పితృ దేవతలను స్మరించుకుని.. వారికి తర్పణాలు ఇచ్చేందుకు చాలా పవిత్రంగా భావిస్తారు. పుణ్య నదుల్లో కాని .. కుంభమేళా జరిగే ప్రదేశంలో కాని.. గయ లో కాని పిండ ప్రదానం చేస్తే ఉత్తమ లోకాలకు చేరుకుంటారని పురాణాలు చెబుతున్నాయి.

మిగతాద్ది 2 లో

ఫోన్ ట్యాపింగ్ కేసులో

## కీలక పరిణామం

మాజీ ఏఎస్పీ తిరుపతన్నకు బెయిల్ మంజూరు

10 నెలలు జైలులో గడిపిన తిరుపతన్న



**కబురు,హైదరాబాద్ జనవరి 27:**
తెలంగాణలో అత్యంత సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇన్నాళ్లు అరెస్ట్‌లు, దర్యాప్తులు, విచారణల తర్వాత- ఈ కేసులో ఫస్ట్ బెయిల్ వచ్చింది.

మిగతాది 2లో

## అర్హులందరికీ రైతు భరోసా జమ చేస్తాం



**కబురు,హైదరాబాద్ జనవరి 27:**
రైతుల ఖాతాల్లో రైతు భరోసా జమ చేసే ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తొలి విడతలో మండలానికి ఒక గ్రామంలో రైతు భరోసా సొమ్ము విడుదల చేస్తున్నట్లు చెప్పారు. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా 4,41,911 మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేసినట్లు చెప్పారు. 577 మండలాల్లోని 9,48,333 ఎకరాలకు గాను రూ.530 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రైతు భరోసా ఇస్తామని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

నేతలకే అవార్డులు ఇవ్వాలా..

## బండి సంజయ్‌పై మహేష్ కుమార్ గౌడ్ ఫైర్



**కబురు,హైదరాబాద్ జనవరి 27:**
పద్మ అవార్డుల పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన కామెంట్లు రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. తెలంగాణ ఉద్యమకారుడు, ప్రజాగాయకుడు గద్దర్ పేరు ప్రస్తావించి.. ఆయన 'బరాబర్ ఇవ్వం' అని బండి సంజయ్ చేసిన కామెంట్లపై కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. ఇప్పటికే ఎంపీ చామల కిరణ్ రెడి , అద్దంకి దయాకర్ వంటి నేతలు స్పందించి విమర్శలు చేశారు. తాజాగా.. బండి కామెంట్లపై టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు.

మిగతాద్ది 2 లో



కేటీఆర్ కు ఆలోచన తక్కువ..

## ఆవేశం ఎక్కువ

**కబురు,హైదరాబాద్ జనవరి 27:**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. సోమవారం (జనవరి 27) ఆమె మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాలు (రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) కేటీఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్‌కు ఆలోచన తక్కువ.. ఆవేశం ఎక్కువ అని ఎద్దేవా చేశారు. పథకాలు మండలంలో ఒక్క గ్రామానికే అంటూ ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారని మండిపడ్డ సీతక్క.. ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అన్ని గ్రామాల్లో పథకాలు అమలు చేస్తామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి తీరుతామని హామీ ఇచ్చారు. నాలుగు కొత్త పథకాల ప్రారంభోత్సవాలతో రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొన్నదని అన్నారు.

02

తెలుగు దినపత్రిక
RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

## సంపాదకీయం

# ఇంగితం సంగతేంటి?

ఇంగితజ్ఞానం ఇంగితజ్ఞానమే, చదువులు చదువులే! చదువు పరమావధి జ్ఞానమే అయినా, చదువుకున్న వారందరూ జ్ఞానులు కాలేరు. అత్యంత దురదృష్టకరమైన విషయమేమిటంటే, చదువు కున్న వారిలో కొందరు కనీసం ఇంగితజ్ఞానులు కూడా కాలేరు. విపరీతంగా చదువుకుని, బహు పట్టభద్రులై, పాఠాలు బోధించే స్థాయిలో ఉన్నా, ఇలాంటివారు ఎప్పటికప్పుడు తమ ఇంగితజ్ఞాన రాహిత్యాన్ని బయటపెట్టుకుంటూ జనాలను విభ్రాంతికి గురిచేస్తుంటారు. 'విద్యలేనివాడు వింత పశువు' అంటూ నిరక్షరాస్యులను ఎద్దేవా చేసే పెద్దలు – అతి విద్యావంతులైన ఇంగితజ్ఞాన రహితులను ఏమంటారో!'చదువది యెంతగల్గిన రసజ్ఞత యించుక చాలకున్న నా/ చదువు నిరర్థకమ్ము గుణసంయుతులెవ్వరు మెచ్చరెచ్చుటన్/ బదునుగ మంచి కూర నలపాకము చేసిననైన నందు నిం/ పొదవెడు నుప్పు లేక రుచి బుట్టగ నేర్చునటయ్య భాస్కరా!' అని శతకకారుడు వాపోయాడు. రసజ్ఞత లేని చదువును ఉప్పులేని కూరతో పోల్చాడు. బహుశా, ఎంత చదువు చదువుకున్నా, కాస్తంతైనా ఇంగితజ్ఞానం లేనివారు ఆయనకు తారసపడి ఉండరు. అలాంటి అతి చదువరులే తారసడితే ఆయన ఇంకెంతలా వాపోయేవాడో! ఈ రోజుల్లో చదువుకున్న వాళ్లలో రసజ్ఞత సంగతి దేవుడెరుగు, ఇంగితజ్ఞానం కూడా కొరవడు తోందంటే, మన చదువులు ఎలా అఘోరిస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. అసలు మన చదువులు ఇలా ఎందుకు అఘోరిస్తున్నాయో, అందుకు గల కారణాలను అన్వేషించే వాళ్లు బహు అరుదు. 'చాలామందికి, పిల్లల్ని చదువంటే బెదరగొట్టడం చాతనయినంత బాగా వాళ్లకి చదువు మీద ఇష్టం కలిగించడం చాతకాదు' అంటారు కొడవటిగంటి కుటుంబరావు. 'చదువు' నవలలో ఆయన వెలి బుచ్చిన అభిప్రాయం ఇది. బెదరగొట్టి మరీ పిల్లలకు చదువు చెప్పే బడిపంతుళ్ల ధోరణి కూడా చదువుకున్న వాళ్లలో ఇంగితజ్ఞాన లోపానికి ఒక కీలక కారణం. బెదరగొట్టి పిల్లలకు చదువు చెప్పే దండోపాయ నిపుణులు పురాణకాలం నుంచే ఉన్నారు. ప్రహ్లాదుడికి చదువు చెప్పిన చండా మార్కుల వారసత్వాన్ని కొందరు నేటికీ కొనసాగిస్తున్నారు. కార్పొరేట్ విద్యా సంస్థల్లో చండా మార్కుల వారసులకే గిరాకీ ఎక్కువగా ఉంటోంది. ఇలాంటి గురువులు పిల్లల బుర్రల్లోకి పాఠాల నైతే ఎక్కించగలరేమో గాని, చిటికెడు ఇంగితజ్ఞానాన్ని మాత్రం అలవరచలేరు. 'ఇంగితజ్ఞానం మరీ అంత సర్వసాధారణమైనది కాదు' అంటాడు ఫ్రెంచ్ తత్త్వవేత్త వోల్టేర్. ఇంగితజ్ఞానాన్ని ఇంగ్లిష్‌లో 'కామన్‌సెన్స్' అంటారు. అలాగని, ఇది మనుషులందరికీ ఉండే లక్షణ మని అనుకుంటే పొరపాటే! 'మనుషులందరిలోనూ ఇంగితజ్ఞానం ఉందనే నమ్మకంతో కొన్నిసార్లు మనం ప్రమాదంలో పడుతుంటాం' అన్నాడు ఐరిష్ సంగీతకారుడు హోజీర్.ఒకప్పుడు సమాజంలో నిరక్షరాస్యులు ఎక్కువగా ఉండేవారు. ఇప్పుడు అక్షరాస్యులు బాగా పెరిగారు. అక్షరాస్యత పెరిగితే, జనాల్లో బుద్ధి జ్ఞానాలు, తెలివితేటలు పెరగడం సర్వసహజ పరిణామమనేది ఒక అమాయకపు అంచనా. సమాజంలో అక్షరాస్యత పెరిగింది, నిజమే! తత్ఫలితంగా మూర?త్వం తగ్గిందనుకుంటే పొరపాటే! 'చదవేస్తే ఉన్న మతి పోయింద'నే నానుడి ఉంది. ఇప్పటి చదువులను చూస్తే, పరిస్థితి అలాగే ఉందనిపిస్తుంది. ఈ చదువులతో కొందరిలో ఇంగితజ్ఞానం లోపిస్తుంటే, ఇంకొందరిలో చావుతెలివి పెచ్చుమీరుతోంది. బొటాబొటి చదువుల సైబర్ నేరగాళ్ల చేతిలో ఉన్నత విద్యావంతులు సైతం బోల్తాపడుతున్న ఉదంతాలను ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఒకవైపు శాస్త్రవేత్తలు కృత్రిమ మేధతో కుస్తీలు పడుతున్న రోజులు వచ్చిపడ్డాయి గాని, మనుషుల్లో ఇంగితాన్ని పెంచే చదువులే కరవవుతున్నాయి. 'నడవడికను చక్కబరచడానికి ఉత్త పాఠ్య పుస్తకాల చదువు చాలదు' అని గాంధీజీ చెప్పిన మాటలను నేటి కార్పొరేట్ విద్యావ్యవస్థ పట్టించు కుంటున్న దాఖలాలు కనిపించడం లేదు.

## అర్హులందరికీ రైతు భరోసా జమ చేస్తాం

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర వ్యాప్తంగా మొదటి రోజు 15,414 కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు మంత్రి తుమ్మల చెప్పారు. "కొత్త కార్డుల్లో 51,912 మందికి ఫిబ్రవరి నుంచి రేషన్ పంపిణీ చేస్తాం. తొలి రోజు మండలానికి ఒక గ్రామం చొప్పున కొత్త రేషన్ కార్డులు జారీ చేశాం. పాత రేషన్ కార్డుల్లో అదనంగా 1.03 లక్షల మంది పేర్లు చేర్చారు. 501 గ్రామాల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రారంభమైంది. మొదటి రోజు 20,336 మంది భూమిలేని కూలీలకు నిధులు విడుదలయ్యాయి" అని తెలిపారు.

## కేటీఆర్ కు ఆలోచన తక్కువ.. ఆవేశం ఎక్కువ

మొదటి పేజీ తరువాయి

జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే.తొలి విడతలో భాగంగా హైదరాబాద్ జిల్లాను మినహాయించి రాష్ట్రంలోని ప్రతి మండలంలో ఒక గ్రామంలో నాలుగు పథకాలు ప్రారంభించారు. దీనిపై ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ అభ్యంతరం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ పార్టీ ఒక్క గ్రామంలోనే ఓట్లు అడిగిందా.. ఒక్క గ్రామ ప్రజలు ఓట్లు వేస్తేనే కాంగ్రెస్ నేతలు గెలిచారా.. అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. అన్ని గ్రామాల్లో స్కీములు ఇంప్లిమెంట్ చేయాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే కేటీఆర్ వ్యాఖ్యలకు పై విధంగా మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు.

## తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రికార్డు

మొదటి పేజీ తరువాయి

గూడు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందించింది. రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న కుటుంబాలకు కొత్త కార్డులు జారీ చేసింది. పాత కార్డుల్లో అదనంగా సభ్యులను నమోదు పక్రియను పూర్తి చేసింది. మొదటి రోజునే రాష్ట్ర ప్రభుత్వం రూ.569 కోట్ల రైతు భరోసా విడుదల చేసింది. మొత్తం 32 జిల్లాల్లో 563 గ్రామాలలో 4,41,911 మంది రైతులకు ఎకరానికి రూ.12 వేల చొప్పున పెట్టుబడి సాయం అందించింది. ఒక్క రోజులోనే మొత్తం రూ.569 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసింది. మొదటి రోజునే 9,48,333 ఎకరాల విస్తీర్ణంలోని భూమికి రైతు భరోసాను చెల్లించింది. 26వ తేదీన బ్యాంకులకు సెలవు దినం కావటంతో.. 27వ తేదీ ఉదయం నుంచి ఈ రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమయ్యాయి. తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రారంభించింది. ఈ పథకం ద్వారా ఏడాదికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తోంది. మొదటి విడతగా రూ.6 వేలు చెల్లించింది. తొలి రోజున దాదాపు 18180 వేల వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఈ నగదు సాయాన్ని వారి ఖాతాల్లో జమ చేసింది. ఈ పథకానికి తొలి రోజునే ఆర్థిక శాఖ రూ.10.91 కోట్లు విడుదల చేసింది. గత పదేండ్లుగా కొత్త రేషన్ కార్డులకు ఎదురుచూసిన తెలంగాణ ప్రజల నిరీక్షణ ఫలించింది. ప్రజా ప్రభుత్వం అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు జారీ ప్రారంభించింది. వీటితో పాటు పాత రేషన్ కార్డుల్లో అదనపు కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేసింది. తొలి రోజున 531 గ్రామాల్లో 15414 కొత్త కార్డులు ఇచ్చింది. వీటిలో 51912 మంది కుటుంబ సభ్యులు లబ్ది పొందారు. వీటితో పాటు అదనపు సభ్యులను చేర్చాలంటూ 1.02 లక్షల మంది కార్డుదారులు దరఖాస్తు చేసుకున్నారు. ఏళ్లకేళ్లుగా పెండింగ్లో ఉన్న ఈ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించింది. ఇప్పటికే ఉన్న కార్డుల్లో అదనంగా 1,03,674 మంది కుటుంబ సభ్యులను నమోదు చేసింది. వచ్చే నెల నుంచి వీరికి రేషన్ పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయనుంది. గూడు లేని నిరుపేదల కు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో తొలి రోజునే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. మొత్తం 72 వేల మంది పేదలకు ఇళ్ల పత్రాలను అందించింది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

మొదటి పేజీ తరువాయి

మాజీ ఏఎస్పీ తిరుపతన్నకు బెయిల్ లభించింది. షరతులతో కూడిన బెయిల్ ను సుప్రీంకోర్టు మంజూరు చేసింది. ట్యాపింగ్ కేసులో 10 నెలలుగా జైల్లో గడిపారు మాజీ పోలీస్ అధికారి తిరుపతన్న బెయిల్ అనంతరం విడుదల కానున్నారు. రాజకీయ నేతల ఆదేశాల మేరకు అందరి ఫోన్లను ట్యాప్ చేశారని, హైకోర్టు జడ్జిల ఫోన్లు కూడా ఇందులో ఉన్నాయని మాజీ ఏఎస్పీ తిరుపతన్నపై ఆరోపణలు ఉన్నాయి. ఆధారాలు చెరిపేయడంలోనూ ఆయనదే కీలక పాత్ర అనే అభియోగాలు కూడా ఉన్నాయి. 2023 డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాలు రాగానే ఆధారాలు ధ్వంసం చేసిట్టుగా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ కేసులో ఆరెస్టైన తిరుపతన్న పది నెలలుగా జైలులో ఉండగా.. తాజాగా ఆయనకు బెయిల్ ఇచ్చింది సుప్రీం కోర్ట్. వాస్తవానికి ఫోన్ ట్యాపింగ్ కేస్ లో అరెస్ట్ అయ్యిన వారిలో మొదటి వ్యక్తి తిరుపతన్న.. ఫోన్ ట్యాపింగ్ కేసులో నలుగురిని గత ఏడాదిలో హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు.. అడిషనల్ ఎస్పీ ప్రణీత్ రావ్, అడిషనల్ ఎస్పీ భుజంగ రావ్, అడిషనల్ ఎస్పీ తిరుపతన్న, మాజీ టాస్క్ ఫోర్స్ డీసీపీ రాధాకిషన్ రావ్ లను పోలీసులు అరెస్ట్ చేసారు. దాదాపు 10 నెలలకు పైగా జైల్ లోనే ఉన్నారు. బయటికి వచ్చేందుకు అనేక సార్లు బెయిల్ పిటిషన్ లు దాఖలు చేసినప్పటికీ రిజెక్ట్ అవుతూ వచ్చాయి. హై కోర్టులో పలుమార్లు బెయిల్ పిటిషన్లు దాఖలు చేసినప్పటికీ ఇక్కడ ఊరట లభించలేదు. తాజాగా సుప్రీం కోర్టును ఆశ్రయించగా అడిషనల్ ఎస్పీ తిరుపతన్నకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. తిరుపతన్నను గత ఏడాది 24న ఫోన్ ట్యాపింగ్ కేసులో పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో అదే సమయంలో మరో అడిషనల్ ఎస్పీ భుజంగరావు ఉన్న సైతం పోలీసులు అరెస్టు చేశారు. వీరిద్దరూ అనేకసార్లు లోయర్ కోర్టుతో పాటు హైకోర్టులోను బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు. ఇప్పటివరకు ఎవరికీ పూర్తిస్థాయిలో బెయిల్ మంజూరు కాలేదు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై దేశ వ్యాప్తంగా చర్చ జరిగింది. రాజకీయ ప్రత్యర్థులు, హైకోర్టు జడ్జిలు, జర్నలిస్టుల ఫోన్లను ట్యాప్ చేసినట్టు పోలీసులు ఆరోపణలు మోపారు.. వీటికి సంబంధించి కోర్టులో ఇంకా కేసులు నడుస్తూనే ఉన్నాయి. ఈ కేసులో రెగ్యులర్ బెయిల్ పొందిన మొదటి వ్యక్తి తిరుపతన్న.. సుప్రీం కోర్టు ఆదేశాలతో జైలు నుంచి విడుదల కానున్నారు.

# నేతలకే అవార్డులు ఇవ్వాలా..

## బండి సంజయ్‌పై మహేష్ కుమార్ గౌడ్ ఫైర్

మొదటి పేజీ తరువాయి

సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..RSS, BJP నేతలకే పద్మ అవార్డులు ఇవ్వాలా? అని ప్రశ్నించారు. కేంద్రహోంశాఖా సహాయ మంత్రిగా ఉండి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరం అని అన్నారు.రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధంగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా యుద్ధ నౌకగా గద్దర్ పేరు చిరస్మరణీయమని తెలిపారు. మరోవైపు.. బండి సంజయ్ వ్యాఖ్యల ప్రభావంతో నాంపల్లి బీజేపీ కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. కాంగ్రెస్ కార్యకర్తలు బండి దిష్టిబొమ్మ దహనం చేశారు. బండితో పాటు బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గాంధీభవన్ నుంచి బీజేపీ కార్యాలయం వైపు ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్తత చోటు చేసుకుంది. కాగా, పద్మ అవార్డుల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి సైతం అసహన వ్యక్తం చేశారు.గోరటి వెంకన్న, గద్దర్, జయధీర్ తిరుమలరావు, చుక్కా రామయ్య, అందెశ్రీ వంటి ప్రముఖుల పేర్లు కేంద్రానికి సిఫార్సు చేసినా పట్టించుకోలేదని మండిపడ్డారు. ఏపీకి 5 అవార్డులు ఇచ్చారని.. తెలంగాణకు నాలుగైనా ఇవ్వాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. పద్మ అవార్డుల విషయంలో చూపిన వివక్షపై కేంద్రానికి లేఖ రాయాలని నిర్ణయించారు. అయితే, సీఎం రేవంత్ వ్యాఖ్యలకు స్పందించిన బండి సంజయ్.. గద్దర్‌కు ఇవ్వబోం అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో ఆయన దిష్టిబొమ్మను కాంగ్రెస్ శ్రేణులు తగులబెట్టారు.

# మౌని అమావాస్య ఎందుకంత విశిష్టమైనది?

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం కుభమేళా ప్రయాగ్ రాజ్ లో జరుగుతుంది. ఆరోజున (జనవరి 29) దాదాపు 10 కోట్ల మంది భక్తులు పుణ్య స్నానం ఆచరించేందుకు ప్రయాగ్ రాజ్ కు వస్తారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అంచనా వేస్తుంది. ఈ రోజున పుణ్యనదుల్లో చేసే స్నానాన్ని అమృత స్నానం అంటారు.

### మౌని అమావాస్య ఎప్పుడు

ఈ సంవత్సరం (2025) మౌని అమావాస్య తేదీ జనవరి 28న సాయంత్రం 7:35 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ తేదీ మరుసటి రోజు అంటే జనవరి 29 సాయంత్రం 6:05 గంటలకు ముగుస్తుంది. జనవరి 29న మౌని అమావాస్య జరుపుకుంటారు. ఈ రోజున మౌని అమావాస్య ఉపవాసం కూడా పాటిస్తారు. మహా కుంభంమేళాలో అమృత స్నానం కూడా చేస్తారు.

### మౌని అమావాస్య ..గంగానది స్నానం ప్రాముఖ్యత

మౌని అమావాస్య రోజున ( జనవరి 29) పితృదేవతలకు నైవేద్యాలు, పిండ ప్రదానం.. దానాలు కూడా చేస్తారు. ఆ రోజున గంగా స్నానం చేయడం చాలా ప్రాముఖ్యత కలిగి ఉంది. పెద్దలు ఉత్తమలోకాలకు చేరుకోకుండా మధ్యలోనే ఉంటే.. ఆరోజు ( జనవరి 29) వారి పేరున నీళ్లు.. నువ్వులను.. తర్పణాలు వదిలితే ఉత్తమలోకాలకు చేరుకుంటారని పండితులు చెబుతున్నారు. మౌని అమావాస్య రోజున సూర్యోదయానికి ముందు గంగానదిలో స్నానం చేసే సంప్రదాయం ఉంది. మౌని అమావాస్య నాడు గంగానదిలో స్నానం చేయడం అమృతంలో స్నానం చేయడంతో సమానమని భావిస్తారు. మౌని అమావాస్య నాడు గంగానదిలో స్నానం చేసేవారికి అమృతంలో స్నానం చేసినంత ప్రయోజనాలు లభిస్తాయని నమ్ముతారు.
హిందూ మతంలో గంగానదిలో స్నానం చేయడం చాలా పవిత్రంగా భావిస్తారు. గంగానదిలో స్నానం చేయడం ద్వారా ఒక వ్యక్తి చేసే పాపాలు తొలగిపోతాయి. పురాణాల ప్రకారం, గంగానదిలో స్నానం చేయడం పవిత్రత సముద్ర మథనానికి సంబంధించినదని చెబుతారు. సముద్ర మథనం సమయంలో అమృతపు కుండ ఉద్భవించింది. దీని గురించి దేవతలకు, రాక్షసులకు మధ్య అమృత కలశం విషయంలో గొడవ జరిగింది. ఈ సమయంలో కలశం నుండి కొన్ని నీటి చుక్కలు ప్రయాగ్‌రాజ్, హరిద్వార్, ఉజ్జయిని, నాసిక్‌లలో పడ్డాయి. ఈ ప్రదేశాలలో ప్రవహించే నదుల నీరు అమృతం పడటం వల్ల స్వచ్ఛంగా మారింది. అందుకే పండుగలు, పౌర్ణమి, అమావాస్య వంటి తిథి దినాలలో గంగా స్నానం చేస్తారు.

### మౌని అమావాస్య కథ

గరుడ పురాణం ప్రకారం..ఇది పురాతన కాలం నాటి విషయమని గరుడపురాణం ద్వారా . కాంచీపురం అనే నగరంలో దేవస్వామి అనే బ్రాహ్మణుడు తన కుటుంబంతో నివసిస్తున్నాడు. అతని భార్య చాలా ధార్మికురాలు... పతివ్రత.. గుణవంతురాలు. దేవస్వామి బ్రాహ్మణ దంపతులకు 7 కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. దేవస్వామి తన కుమార్తె వివాహం కోసం జ్యోతిష్యుడిని సంప్రదించినప్పుడు, జ్యోతిష్కుడు ఆ బ్రాహ్మణుని జాతకంలో గ్రహాల స్థితిని చూసి విచారకరమైన వార్త చెప్పాడు. నీకు అల్లుడుగా నీచుడు.. దుర్మార్గుడు.. తల్లి దండ్రులను పట్టించుకోనివాడు.. భార్యను .. అత్తమామలను ఇబ్బంది పెట్టేవాడు వస్తాడని చెబుతాడు. అంతేకాదు పెళ్లి అయిన అనతి కాలంలోనే నీకుమార్తె వితంతువు అవుతుందని చెబుతాడు. విధి అలా ఉంది. దానిని ఎవరూ తప్పించలేరు కదా..అని జ్యోతిష్కులు చెబుతారు.
ఏది జరగాలో శివుడి ఆజ్ఞ మేరకు బ్రహ్మ సృష్టిస్తాడని పురాణాలు చెబుతున్నాయి. కాలం గడిచిన తరువాత దేవస్వామి కుమార్తెకు వివాహ వయస్సు రావడంతో … ఓ బ్రాహ్మణునకు నరసింహుడు అనే వ్యక్తికి ఇచ్చి పెళ్లి చేస్తారు. నరసింహుడు చాలా దుష్టుడు.. చెడ్డవాడు అని తెలిసినా..అతని తల్లి దండ్రులు,, దాచిపెట్టి.. వివాహం అయిన తరువాత అయినా మారుతాడేమోనని.. గుణవంతురాలు.. వినయశీలి అయిన దేవస్వామి కుమార్తెను కోడలిగా తెచ్చుకున్నారు. పెళ్లి అయిన తరువాత నరసింహుడు చెడు అలవాట్ల వలన మద్యం సేవిస్తూ.. మాంసం తినుచూ.. భార్యను కూడా తినమని బలవంతం పెట్టేవాడు. నిత్యం నరసింహుడు తన భార్యను చిత్రహింసలు పెట్టేవాడు. ఇలా ఉండగా నరసింహుడి ఆగడాలను భరించలేక … అతని తండ్రి చంపాడు. ఇలా ఆయన చేసిన పాపాల వలన ఇటు స్వర్గానికి.. అటు నరకానికి వెళ్లలేక మధ్యలో ఊగిసలాడుతున్నాడు. ఆ సమయంలో నరసింహుడి బాధ వర్ణనాతీతం. ఇలా ఉండగా గంగా నదిలో నరసింహుడి తండ్రి పిండప్రదానం చేశాడు. అది కూడా మౌని అమావాస్య రోజున చేయడంతో నరసింహుడు ఉత్తమలోకాలకు చేరుకున్నాడు.
కుంభమేళాలో స్నానం అతి ముఖ్యమైన ఆచారం. అయితే, మకర సంక్రాంతి నుండి ప్రారంభించి ప్రతిరోజూ సంగమంలో స్నానం చేయడం పవిత్రంగా భావిస్తారు. కొన్ని ప్రత్యేకమైన పవిత్ర స్నాన తేదీలు ఉన్నాయి. వీటిని 'అమృత స్నానం' అని పిలుస్తారు. జనవరి 29న జరిగే మౌని అమావాస్య మహా కుంభమేళాలో మూడవ పవిత్రమైన తేదీ అవుతుంది. మౌని అమావాస్య కాకుండా వచ్చే నెల( ఫిబ్రవరి 2025)లో మరో మూడు రోజులు ఉంటాయి..ఈ మూడు రోజులు ఫిబ్రవరి 3, అంటే బసంత్ పంచమి రోజు సోమవారం, ఫిబ్రవరి 12, అంటే మాఘ పూర్ణిమ.. ఫిబ్రవరి 26, అనగా మహా శివరాత్రి రోజున అమృత స్నానాలు ఆచరిస్తారు.

## మీ పథకాలకు మీరు ఏమైనా పేర్లు పెట్టుకోండి..

### కానీ కేంద్ర పథకాల పేర్లు మార్చితే ఊరుకోం

మొదటి పేజీ తరువాయి

లేక పాకిస్తాన్..బంగ్లాదేశ్ నుంచి తెచ్చి ఖర్చు చేస్తున్నారా? ప్రజలు కట్టిన పన్నులతోనే కేంద్రమైనా, రాష్ట్రమైనా ఖర్చు చేస్తోంది కదా? గతంలో పీఎం ఆవాస్ యోజన పేరుతో 2 లక్షల 40 వేల ఇండ్లను కేంద్రం మంజూరు చేస్తే... కేసీఆర్ ఒక్క ఇల్లు కట్టకుండా ప్రజలను రోడ్డున పడేసింది నిజం కాదా? డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసింది నిజం కాదా?" అంటూ ప్రశ్నలు కురిపించారు. పద్మ అవార్డుల జాబితాను పంపేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి పంపాలని హితవుపలికారు. గద్దర్‌కు ఎట్లా పద్మ అవార్డులిస్తామని ప్రశ్నించారు. ఎంత మంది బీజేపీ కార్యకర్తలను మట్టు పెట్టారో తెలియదా అని అన్నారు. వందల మంది బీజేపీ కార్యకర్తలు నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన చేస్తే... నక్సలైట్లతో కలిసి హత్య చేయించిన వ్యక్తి గద్దర్ అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ సెంటిమెంట్‌తో ఎవరు లాభపడ్డారో... ఎవరు బలైపోయారో ప్రజలందరికీ అర్థమైందని కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

# జర్నలిస్టుల విలువలను కాపాడండి

**- బోర్ల వద్ద జర్నలిస్టుల పేర్లు చెప్పే వారిపై చర్యలు తీసుకోవాలి...**
**- వత్తాసు పలుకుతున్న రెవిన్యూ సిబ్బందిపై ద్రుష్టి పెట్టండి...**
**- తహసిల్దార్ కు వినతి పత్రం అందించిన కూకట్పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు...**
**- మా దృష్టికి వస్తే కేసులు నమోదు చేస్తాం: తహసీల్దార్ స్వామి...**



**కబురు న్యూస్,కూకట్పల్లి,జనవరి 27 :** జర్నలిస్టుల విలువలు దిగజార్చే విధంగా వ్యవహరిస్తున్న వారి పట్ల చర్యలు తీసుకోవాలని కూకట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రతినిధి బృందం మండల తహసీల్దార్ కు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం కేపీహెచ్బీ కాలనీలోని మండల తహసిల్దార్ స్వామి నాయక్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులు మాట్లాడుతూ బోర్లు వేసే దగ్గర కొందరు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. జర్నలిస్టుల పేరుతో సామాన్యులను బెదిరించడమే కాకుండా ఉన్నతాధికారులకు కూడా ఫోన్లు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిసింది. ఇది సరైన చర్యలు కావనివారు ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల పేరు చెప్పుకొని బెదిరింపులకు పాల్పడుతున్న వారికి కొందరు రెవెన్యూ సిబ్బంది కూడా వత్తాసు పలుకుతున్నారని ఫిర్యాదు చేశారు. సామాన్యులను ఇబ్బందుల గురిచేయడంలో జర్నలిస్టుల ముసుగులో ఉన్నవారికి వత్తాసు పలుకుతున్న రెవిన్యూ సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నానాటికి దిగజారిపోతున్న జర్నలిస్టుల విలువలను కాపాడటంలో మండల మేజిస్ట్రేట్ గా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అడ్డదిడ్డంగా ఫోన్లు చేస్తూ ఇబ్బందుల గురి చేస్తున్న వారిపై కూడా కేసులు నమోదు చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన తహసిల్దార్ స్వామి నాయక్ జర్నలిస్టుల సంఘాలు తీసుకుని నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కొందరు చేస్తున్న తప్పుడు పనుల తో నిజమైన జర్నలిస్టులకు విలువ లేకుండా పోతుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. జర్నలిస్టులు అందరు కలిసి తీసుకున్న నిర్ణయం మంచి పరిణామాలకు దారి తీస్తుందన్నారు. అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నటువంటి తమ సిబ్బంది పై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, సంఘం రాష్ట్ర నాయకులు దయసాగర్, నిమ్మల శ్రీనివాస్, లక్ష్మణ్ కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎం ఏ కరీం, జర్నలిస్టుల సంఘం నాయకులు దామోదర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, గంగరాజు, చంద్ర, సదా మహేష్, మాణిక్య రెడ్డి, నాగరాజు, హరిబాబు, సాగర్ రెడ్డి, హరి, పవన్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాన్ని ఏర్పాటు చేయాలని సబ్ కలెక్టర్కు వినతి



**కబురు న్యూస్ బాన్సువాడ జనవరి 27**

బాన్సువాడ పట్టణంలోని సంగమేశ్వర్ కాలనీలో రేషన్ దుకాణాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం సబ్ కలెక్టర్ కిరణ్మయికి కాలనీవాసులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ ఏర్పడి 25 సంవత్సరాలు అవుతుందని, కాలనీలో 2500 కుటుంబాలు నివాసముంటున్నాయని రేషన్ దుకాణం దూరం ఉండడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు యూనుస్, వసీఫ్,ఇలియాస్, బాసిత్, మధు, రాజు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి వెల్లువెత్తిన ఫిర్యాదులు







**- అర్జీలను సత్వరమే పరిష్కరించాలి..కలెక్టర్..**

**కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరేట్,జనవరి 27 :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 225 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్,కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,ట్రైనీ కలెక్టర్ సంకేత్,డీఆర్డీఓ సాయాగౌడ్,నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, డీపీఓ శ్రీనివాస్, మెప్మా పీ.డీ రాజేందర్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా,అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న లైన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్



**కబురు న్యూస్ బాన్సువాడ జనవరి 27**
బాన్సువాడ పట్టణ లైన్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న రాజేంద్రప్రసాద్ ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా వరంగల్ లో సిఎండి వరుణ్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందుకున్నారు. ఉత్తమ ఉద్యోగ అవార్డు అందుకున్న లైన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ ను సోమవారం ఏఈ సంతోష్ కుమార్, విద్యుత్ సిబ్బందితో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ సంతోష్ కుమార్, విద్యుత్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ చక్రేశ్వర మున్నూరు కాపు సంఘం కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక...



**కబురు న్యూస్,బోధన్ జనవరి 27..**
బోధన్ పట్టణంలోని బ్రహ్మణ్ గల్లిలో గల శ్రీ చక్రేశ్వర మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం బ్రాహ్మణగల్లీ లో నిర్వహించిన ఎన్నికలలో అధ్యక్షులుగా గాదె గోవర్ధన్, ఉపాధ్యక్షులుగా పాంద్రే మహేష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా గాదె సందీప్, సంయుక్త కార్యదర్శి పాలకుర్తి గజేందర్, కోశాధికారిగా పాలకుర్తి మహేందర్, గౌరవ సలహాదారులుగా పాలకుర్తి పోశెట్టి గాదె పోశెట్టి, పాలకుర్తి సాయిరెడ్డి, గాదె లక్ష్మణ్, పాలకుర్తి నడిపి సాయన్న, గాదె సుధాకర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గంగాధర్ రావు పట్వారి, టీపీసీసీ డెలిగెట్ గంగాశంకర్, బోధన్ పట్టణ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బీర్కూర్ శంకర్ ల చేతుల మీదుగా శ్రీ చక్రేశ్వర మున్నూరు కాపు సంఘం క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గంగాధర్ రావు పట్వారి, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, బీర్కూర్ శంకర్ లను పూలమాలలతో సత్కరించారు.

# ప్రభుత్వ బడిలో చేర్పించండి...



**కబురు న్యూస్,బోధన్ జనవరి 27..**
సమగ్ర శిక్షా కార్యక్రమంలో బడి బయట పిల్లలను బడిలో చేర్పించే సర్వే లో భాగంగా సోమవారం బోధన్ మండలంలోని బెల్లాల్, ఊట్పల్లి, గ్రామాలలో కాంప్లెక్స్ సీఆర్పీ శివానంద్ ఆధ్వర్యంలో బడి బయట పిల్లల సర్వే నిర్వహించారు. విద్యా హక్కు చట్టం ప్రకారం బడి ఈడు పిల్లలు ఖచ్చితంగా బడిలో ఉండేలా చూడాలని తల్లిదండ్రులకు ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులు చదివి నాణ్యమైన ఉచిత విద్యను పొందాలని అన్నారు. ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, మధ్యాహ్న భోజనం, రాగి జావా, రెండు జతల ఏక రూప దుస్తులను విద్యా శాఖ అందజేస్తుందని ఈ సందర్భంగా తల్లిదండ్రులకు ఆయన సూచించారు.

# మత్తు పదార్థాలు,మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపాలి

**- జిల్లా కమిటీ సమావేశంలో కలెక్టర్ ఆదేశం...**
**- పాల్గొన్న ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ...**
**- డీ.అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయం...**






**కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరేట్,జనవరి 27 :** గంజాయి,క్లోరోఫామ్,అల్ప్రాజోలం వంటి మాదకద్రవ్యాలు,మత్తు పదార్థాల నిరోధానికి సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశించారు.మత్తు పదార్థాల రవాణా,విక్రయాలపై ఉక్కుపాదం మోపుతూ,నిరంతరం నిఘాను కొనసాగించాలని అన్నారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ శాసన సభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ హాజరై, జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై కూలంకషంగా చర్చించారు. వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి పోలీస్, ఎక్సయిజ్, ఔషధ నియంత్రణ మండలి అధికారులకు కలెక్టర్, ఎమ్మెల్యేలు సూచనలు చేశారు. నిజామాబాద్ ను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో గంజాయి సాగు లేనప్పటికీ ఆంధ్ర, ఒడిశా సరిహద్దు ప్రాంతాల నుండి నిజామాబాద్ మీదుగా గంజాయిని అడపాదడపా మహారాష్ట్రకు స్మగ్లింగ్ చేస్తున్నందున గట్టి నిఘా ఉంచాలన్నారు. ముఖ్యంగా రోడ్డు, రైలు మార్గాల ద్వారా వీటిని రవాణా చేసే అవకాశాలు ఉన్నందున ఆర్టీసీ, రైల్వే అధికారులతో సమన్వయము పెంపొందించుకుని నిరోధక చర్యలు చేపట్టాలని, తనిఖీ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఉంచాలని అన్నారు. గంజాయి విక్రేతలను, దానిని వినియోగించే వారిని గుర్తించి కఠిన శిక్ష పడేలా కోర్టులకు సమగ్ర ఆధారాలు సమర్పించాలన్నారు. కల్తీ కల్లు తయారీ కోసం వినియోగించే అల్ప్రాజోలం నిల్వలను వెలికితీయాలని, మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలకు వివరిస్తూ విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు వీటికి అలవాటుపడకుండా ఉండేందుకు వీలుగా కళాశాలల్లో క్రమం తప్పకుండా అవగాహన సదస్సులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.మత్తు పదార్థాలకు అలవాటుపడిన వారిని ఆ వ్యసనం మానుకునేలా జిల్లా కేంద్రంలో డీ-అడిక్షన్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ మేరకు కలెక్టర్ తన ఛాంబర్లో డి.అడిక్షన్ సెంటర్ ఏర్పాటుపై సంబంధిత అధికారులతో పాటు,ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ విశాల్ తో ప్రత్యేకంగా చర్చించారు.ఈ కేంద్రం ఏర్పాటు దిశగా తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఎక్సయిజ్ డిప్యూటీ కమిషనర్ వి.సోమిరెడ్డి,నిజామాబాద్ ఏ.సీ.పీ రాజా వెంకట్ రెడ్డి,ఎక్సయిజ్ ఎన్ఫోర్స్ మెంట్ సహాయ సూపరింటెండెంట్ డీసీబీ.నాయక్,డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, జిల్లా సంక్షేమ అధికారిణి రసూల్ బీ,పోలీస్,ఎక్సయిజ్, రవాణా,ఔషధ నియంత్రణ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కూరగాయల సాగుపై రైతులతో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమీక్ష...



**కబురు న్యూస్,బోధన్ జనవరి 27..**
పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో గల రైతు వేదికలో మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కూరగాయల సాగుపై రైతులతో సమీక్ష నిర్వహించారు. కూరగాయల సాగుకు సిద్ధంగా ఉన్న రైతుల వివరాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ప్రత్యామ్నాయ పంట కూరగాయలు సాగు చేసే రైతులకు సబ్సిడీ కింద పెట్టుబడి సాయం అందించడం జరుగుతుందన్నారు. తెలిపారు. ఎవరైనా మత్తు పదార్థాల విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సంక్షేమ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, ఏసీపీ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంకు సంధ్యా దామోదర్, పార్టీ నాయకులు నాగేశ్వరరావు, నాగేష్ రెడ్డి, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బడి బయట పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించిన సీఆర్పీలు



**కబురు న్యూస్ నిజాంసాగర్, జనవరి 27**

నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్ రావు పల్లి గ్రామంలో బడి మానేసిన ముగ్గురు పిల్లలను సిఆర్పి శ్రీధర్ కుమార్ గుర్తించి పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి వయసు కలిగిన పిల్లలు బడి బయట ఉండటానికి వెళ్లేదని, విద్య హక్కు చట్టంలో భాగ ంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత నిర్బంధ విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవి సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యార్థి అవార్డు అందుకున్న భవిత రెడ్డి

**కబురు న్యూస్ నస్రుల్లాబాద్ జనవరి 27**

నసురుల్లాబాద్ మండల పరిధిలోని వెంకట సాయి విద్యానికేతన్ లో విద్యను అభ్యసిస్తున్న ఇబ్రహీంపేట్ గ్రామానికి చెందిన దేవారం సంతోష్ రెడ్డి కుమార్తె అయిన భవిత రెడ్డికి ఉత్తమ విద్యార్థిగా అవార్డు అందుకోవడం పట్ల తల్లిదండ్రులు గ్రామస్తులు విద్యార్థిని భవితారెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శివ, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పెట్టుబడుల గురించి మంత్రిని కలిసిన రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి



**కబురు న్యూస్ హైదరాబాద్ ,జనవరి 27**

తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రంలో ఏ వన్ టెక్నాలజీ అభివృద్ధి కోసం జపాన్ పెట్టుబడులు పెట్టాలని కోరుతూ సోమవారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి జపాన్ బృందంతో కలిశారు. ఈ సందర్భంగా జపాన్ బృందంతో కలిసి రాష్ట్ర సచివాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుతో జపాన్ బృంద సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా పైడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కొరకు నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలని సంకల్పంతో జపాన్ నుండి కంపెనీలో తీసుకువచ్చి నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జపాన్ బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదుగురికి జైలు శిక్ష...

**కబురు న్యూస్,బోధన్ జనవరి 27..**
బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనం నడిపిస్తున్న సంగం గ్రామానికి చెందిన కాంబ్లి గంగా దీపక్, పట్టణంలోని రెంజల్ బేస్ కు చెందిన కర్రోళ్ల సాయిలు లపై కేసు నమోదు చేసి న్యాయస్థానంలోని సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా ఒకరోజు జైలు శిక్ష విధించినట్లు సీఐ పేర్కొన్నారు. రాకాసిపేట్ లో బహిరంగంగా మద్యం సేవిస్తున్న ఇద్దరికీ, అంబేద్కర్ చౌరస్తా లో రోడ్డుపైన పండ్ల బండితో ట్రాఫిక్ అంతరాయం కలిగించిన ఒక వ్యక్తికి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా వారికి కూడా ఒకరోజు జైలు శిక్ష విధించనట్లు సీఐ తెలిపారు.

# దాంపత్య జీవనానికి శివపార్వతులె ఆదర్శం

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్...**

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,జనవరి 27 :**
ఇందూర్ భక్త బృందం కమిటీ ఆధ్వర్యంలో వినాయక నగర్ బస్వ గార్డెన్ లో గత ఏడు రోజులుగా బ్రహ్మ శ్రీ ఫణతుల మేఘరాజ్ శర్మచే శ్రీ శివ పురాణ ప్రవచనములు జరుగుతున్నాయి.సోమవారం చివరి రోజు శివపార్వాతుల కళ్యాణనికి వేల సంఖ్యలో హాజరైన భక్తుల నడుమ అంగరంగ వైభోవంగా కల్యాణమహోత్సవం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరై ప్రత్యేక పూజ,కళ్యాణం,హారతి కార్యక్రమాలలో పాల్గొన్నారు.హిందూ ధర్మంలో జరిగే పెళ్ళి,కన్యధానం,దాంపత్యం యొక్క గొప్పతనం వల్లే



ప్రచాత్య దేశాలకు మన సంస్కృతి, సంప్రదాయాలు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు.ఆదర్శ దంపతులైన శివపార్వతులు దాంపత్యం జీవనం సాగించే అందరికి ఆదర్శం అన్నారు. మహాశివుడు పార్వతి దేవిని గౌరవించి అర్థ శరీరభాగాన్ని ఇచ్చి అర్ధనారీశ్వరుడిగా మారి సమస్త మానవాళికి స్త్రీగా భార్యను ఎలా గౌరవించలో గొప్ప సందేశాన్ని ఇచ్చారన్నారు. సనాతన



ధర్మ రక్షణకు కంకణ బద్దులై హిందూ జాతిని జాగృతం చేయడంలో ఇందూర్ భక్త బృందం వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలను అభినందించారు.అనంతరం భక్తులకు నిర్వహించిన మహా అన్నదానంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆగమయ్య గురుస్వామి, చెన్న గంగరత్నం, పార్శి రాజు, ఎంసాని రవి, లఖిశెట్టి శ్రీనివాస్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా నాయకుడి అరెస్టు

**- విలేకరుల సమావేశంలో ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి వెల్లడి...**

**కబురు న్యూస్,నిజామాబాద్ క్రైమ్,జనవరి 27 :**
వరుస చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాలోని నాయకుడిని అరెస్టు చేసినట్లు ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి వెల్లడించారు.చోరీకి సంబంధించిన వివరాలు సోమవారం ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. మహారాష్ట్రకు చెందిన కరణ్ సింగ్, కరణ్ సింగ్ బాపూరి,మనోహర్ సింగ్,అజయ్ సింగ్ లు కలిసి ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు.నిజామాబాద్ జిల్లాలో వివిధ ప్రాంతాలలో పలు చోట్ల చోరీలకు పాల్పడుతున్నట్లు తెలిపారు.ఈ ముఠా చోరీలకు పాల్పడే ముందు ద్విచక్ర వాహనాలను చోరీ చేసి ఆ వాహనాలపై అర్ధరాత్రి వారిని గుర్తుపట్టకుండా మంకీ క్యాప్ లు ధరించి ఇనుపరాడ్ తో షట్టర్ కు ఉన్న తాళాలను కట్టర్ తో తొలగించి షట్టర్ ను పైనకు ఎత్తి ముందుగా ఒక వ్యక్తిని లోపలికి పంపించి చోరీకి పాల్పడుతున్నారని తెలిపారు.ఈ



దొంగల ముఠా నగరంలోని పూసల గల్లీతోపాటు హైదరాబాద్ రోడ్ లో గల శ్రీనగర్ కాలనీలోని మెడికల్ లో చోరీకి పాల్పడ్డారని,అదేవిధంగా చంద్రశేఖర్ కాలనీలోని ఓ మెడికల్ షాపులో,సుభాష్ నగర్ లోని ఒక షాపు వద్ద చోరీకి పాల్పడి సీసీ కెమెరాకు సంబంధించిన డివిఆర్ ని తీసుకొని వెళ్ళిపోయినట్లు ఏసీపీ వెల్లడించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఒకటో టోన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.ఇందులో భాగంగా నగరంలోని గంజ్ లో అనుమానస్పదంగా తిరుగుతున్న కరెన్ సింగ్ ని అదుపులోకి తీసుకొని విచారించారు.అదేవిధంగా ఈనెల తొమ్మిదవ తేదీన నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతంలో ఒక ఇంటి ముందు నిలిపిన హోండా షైన్ ను నకిలీ తాళంతో దొంగిలించారన్నారు.దొంగిలించిన వాహనంతో రైల్వే స్టేషన్ ప్రాంతంలో గల తిలక్ గార్డెన్ కాంప్లెక్స్ లో మెడికల్ షాప్ లో చోరీకి పాల్పడి 85వేల నగదును దొంగిలించారు.అదే రోజు పూసల గల్లీలోని ఒక బట్టల షాపు షట్టర్ తాళాలు తొలగించి రెండు లక్షల 40 వేల రూపాయలు నగదును ఎత్తుకెళ్ళారని తెలిపారు.దీంతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో చోరీలకు పాల్పడ్డారని మరో ముగ్గురి కోసం ప్రత్యేక బలగాలతో గాలింపు చర్యలు చేపడుతున్నామని అన్నారు.ఈ 11 దొంగతనం కేసులలో ఆరు లక్షల సొత్తు చోరీకి గురికాగా నిందితుడి వద్ద నుంచి 20వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నామని,పరారిలో ఉన్న ముగ్గురు నిందితులు దొరికితే మిగతా సొత్తు కూడా దొరికే అవకాశాలు ఉన్నాయని అన్నారు.నిందితుడు నుండి చోరీకి గురైన వాహనంతో పాటు చోరీకి ఉపయోగించిన పరికరాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.ఈ విలేకరుల సమావేశంలో వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి పాల్గొన్నారు.ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

# విద్యార్థుల కోసం క్రీడలు నిర్వహించడం అభినందనీయం

**- వెల్ నెస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో వారం రోజులపాటు క్రికెట్ లీగ్...**
**- ప్రారంభించిన మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి...**

**కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్, జనవరి 27 :**

మానసిక ఉల్లాసం కోసం క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని అలాంటి క్రికెట్ లీగ్ వెల్నెస్ హాస్పిటల్స్ నిర్వహించడం అభినందనీయం అని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం నిజామాబాద్ నగరంలోని పాలిటెక్నిక్ గ్రౌండ్ లో వెల్నెస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో క్రికెట్ లీగ్ ను ఎండి సుమన్ గౌడ్, అసద్ ఖాన్, వివేక్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బొదు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా 24 టీమ్స్ పేర్లు నమోదు చేసుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి విచ్చేసి క్రికెట్ ను మొదటి రోజు అట్టహాసంగా ప్రారంభించారు. బ్యాటింగ్ చేస్తూ చదువుకునే రోజులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశలో చదువుతో పాటు క్రీడలు



కూడా ముఖ్యమని గమనించి క్రికెట్ లీగ్ ను ఏర్పాటు చేసిన వెల్నెస్ హాస్పిటల్స్ వైస్ ప్రెసిడెంట్ బోదు అశోక్ కుమార్ ను అభినందిస్తూ,ఆశీర్వదిస్తున్నామన్నారు.క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం ఏర్పడుతుందన్నారు.ఈ క్రీడలలో పాల్గొన్న గెలుపొందిన క్రీడాకారులకు హెల్త్ కార్డులు ఇవ్వడం గొప్ప విషయం అన్నారు.నిజామాబాద్,కామారెడ్డి,బోధన్,ఆర్మూర్,బాన్సు వాడ, నిర్మల్ నుంచి వివిధ కళాశాలలు క్రికెట్ లో పాల్గొనడం చూస్తుంటే రాబోవు రోజుల్లో ఉమ్మడి జిల్లా నుంచి గొప్ప క్రీడాకారులను రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదుగుతారని నమ్మకం కలుగుతుందన్నారు.రాష్ట్రం ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు.హైదరాబాదులో వెల్నెస్




హాస్పిటల్ ఎన్నో వైద్య సేవలు అందిస్తుందని,నిజామాబాద్ లో ఏడవ బ్రాంచ్ ను ఏప్రిల్ లో ప్రారంభించడం జిల్లా ప్రజలకు సువర్ణ అవకాశమన్నారు.జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.అనంతరం రెండవ మ్యాచ్ ను రూరల్ ఎం అర్ ఓ నాగర్జున విచ్చేసి టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్,తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, సుడా చైర్మన్ కేశ వేణు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజరెడ్డి,క్లస్టర్ హెడ్ భార్గవ్,జిఎం మన్నె రాజేష్,వెన్నెస్ హాస్పిటల్ సిబ్బంది,క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లుకు జేపీసీ ఆమోదం


వక్ఫ్ సవరణ బిల్లు పరిశీలన కోసం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది. విపక్ష ఎంపీలు సహా ఇతరులు మొత్తంగా 44 మార్పులు సూచించగా.. 14 సవరణలను కమిటీ ఆమోదించినట్లు ప్యానెల్ ఛైర్మన్ జగదాంబిక పాల్ వెల్లడించారు. ఈ సవరణలు చట్టాన్ని మరింత శక్తివంతంగా మారుస్తాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కమిటీలో ఎన్డీయే సభ్యులు సూచించిన మార్పులకు ఆమోదం లభించగా.. విపక్షాలు సూచించిన మార్పులు తిరస్కరణకు గురయ్యాయి. వీటిపై ప్రతిపక్ష ఎంపీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో కమిటీ పనిచేయలేదని విపక్ష సభ్యులు ఆరోపించారు. మొత్తంగా జేపీసీ సూచించిన 14 ప్రతిపాదనల ఆమోదానికి సంబంధించి జనవరి 29న ఓటింగ్ జరగనుంది. జనవరి 31న తుది నివేదిక లోక్‌సభకు అందజేయనున్నట్లు సంబంధిత వర్గాల సమాచారం.

# వాహనం ఢీకొని చిరుత మృతి

నెల్లూరు: శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని మర్రిపాడు సింగనపల్లి అటవీ ప్రాంతంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని చిరుత మృతి చెందింది. విజయవాడ జాతీయ రహదారి మార్గంలో చిరుత రోడ్డుపైకి వచ్చింది. ఈక్రమంలో వాహనం ఢీకొనడంతో గాయాలపాలైంది. గంట పాటు ప్రాణాలతో ఉన్నా.. దాన్ని కాపాడేందుకు వాహనదారులు సాహసం చేయలేకపోయారు.



# చట్టాన్ని ఉల్లంఘించే స్కానింగ్ సెంటర్ లపై కఠిన చర్యలు

కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,జనవరి 27 :



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గర్భస్తపూర్వ గర్భస్థ పిండా లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టంపై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశము డిఎంహెచ్ఓ డాక్టర్ బి రాజశ్రీ మేడం గారి అధ్యక్షతన డిఎంహెచ్ఓ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారిని మాట్లాడుతూ జిల్లాలో స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ అన్ని ప్రమాణాలు పాటిస్తూ అర్హతలు ఉన్న స్కానింగ్ కేంద్రాలకు మాత్రమే రిజిస్ట్రేషన్, రెన్యువల్ చేయడం జరుగుతుంది



అన్నారు. అదేవిధంగా ఏ స్కానింగ్ కేంద్రంలో అయినా గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేసిన తర్వాత పుట్టబోయే శిశువు ఆడ లేదా మగా అని తెలియజేస్తే పిసిపిఎన్డిటి చట్టం ప్రకారం వారిపై చర్యలు తీసుకోబడును. ఆర్ఎంపి ,పిఎంపీలు రిఫర్ చేసిన ప్రీస్క్రిప్షన్స్ ని ఏ స్కానింగ్ సెంటర్ వైద్యులు కూడా సమ్మతించి స్కానింగ్ చేయరాదని, ఆర్.ఎం.పి పిఎంపీలు వారి నిబంధనలకు అనుగుణంగా మాత్రమే ప్రథమ చికిత్స కేంద్రాలుగా కొనసాగించాలన్నారు. మెడికల్ షాపుల్లో అబార్షన్



కొరకు వాడే ఔషధాలను క్వాలిఫైడ్ డాక్టర్ రిఫరల్ స్లిప్పు లేనిదే అమ్మ రాదని తెలియజేశారు. జిల్లాలో ఉన్న స్కానింగ్ కేంద్రాలన్నీ రికార్డులను, రిపోర్టులను క్రమం తప్పకుండా నమోదు చేయాలని, లేనిచో వారికి రిజిస్ట్రేషన్ కానీ, రినెవల్స్ కానీ చేయడం జరగదు అన్నారు. అదేవిధంగా జిల్లాలో విస్తృతంగా అవగాహన సదస్సులను పిసిపి ఎన్డిటి చట్టంపై , భ్రూన హత్యలపై, ఆడపిల్ల ప్రాధాన్యతపై, బేటి బచావో బేటి పడాఓ పై, పాఠశాలల్లో, కళాశాలల్లో, గ్రామ మరియు మండల స్థాయి సమాఖ్య సమావేశాలలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగే అమ్మ ఒడి కార్యక్రమాల్లో, నెలవారి సమావేశాల్లో, ఆశాలు గృహ సందర్శనలో ,ఐకెపి, మెప్మా ,డిఆర్డిఏ నెలవారి సమావేశాలలో వివిధ శాఖల సమన్వయంతో విస్తృతంగా అవగాహన కలిగించాలన్నారు. జిల్లాలో మొత్తం ఆరు టీం ల ద్వారా జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలను ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో నూతనంగా స్కానింగ్ సెంటర్ రిజిస్ట్రేషన్ కోసం ఒక దరఖాస్తు,స్కానింగ్ సెంటర్ రెన్యువల్ కోసం ఏడు దరఖాస్తులు రావడం జరిగిందని అన్నారు. ఇంకా ఈ సమావేశంలో రేడియాలజిస్ట్ డాక్టర్ దీప్తి,పిల్లల వైద్యులు డాక్టర్ హరిప్రియ,గైనకాలజిస్ట్ డాక్టర్ కీర్తి ప్రియ,డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అంజన, డాక్టర్ సమత,డాక్టర్ రాకేష్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుప్రియ,జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రాధా,మహిళఎన్జీవో పద్మాసింగ్,ఆరోగ్య చైతన్య వేదిక నుండి ఘన్పూర్ వెంకటేశ్వర్లు,మెప్మా నుండి మాధురి,మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి సౌమ్య,డెమో నాగలక్ష్మి ,డిహెచ్ఈ జి వేణుగోపాల్,దేవేందర్ హాజరైనారు.

# పెండింగులో వున్న వేతనాలను వెంటనే విడుదల చేయాలి

కబురు న్యూస్,నిజామాబాద్ కలెక్టరేట్, జనవరి 27 :

మోడల్ స్కూల్ హాస్టల్స్ నాన్ టీచింగ్ సిబ్బందికి పెండింగులో ఉన్న వేతనాలు వెంటనే ఇప్పించాలని, కేజీబీవీ సిబ్బందికి ఇస్తున్న పద్ధతిలోనే వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో ఉన్న మోడల్ స్కూల్ హాస్టళ్ళల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్, వర్కర్లకు గత 05 నెలలుగా




వేతనాలు రావడం లేదన్నారు. ఇందుకు సంబంధించి జిల్లా విద్యాశాఖలో బడ్జెట్ ఉన్నా, వీరికి వేతనాలు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికే వీరికి అతి తక్కువ వేతనాలు ఉన్నాయనీ, అవి కూడా నెలల తరబడి రాకపోవడంతో వారి కుటుంబాల పోషణ భారంగా మారిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మోడల్ స్కూల్ హాస్టల్స్ ను కేజీబీవీ హాస్టల్స్ గానే పరిగణిస్తున్నారన్నారు. కానీ వీరికి కేజీబీవీ తరహాలో వేతనాలు రావడం లేదన్నారు. ఇప్పటికైనా కేజీబీవీ సిబ్బందికి ఇస్తున్న పద్ధతిలోనే మోడల్ స్కూల్ నాన్ టీచింగ్, వర్కర్లకు పేరోల్ కేటాయించి, వేతనాలు ఇవ్వాలన్నారు. వారు ఇతర సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నరేందర్, జిల్లా అధ్యక్షులు ఎం.ముత్తెన్న, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు డి.ప్రశాంతి, నాయకులు రజియాబేగం, హారిక, స్వర్ణలత, సత్యశీల, మమత, వాణి, మానస, చిట్టి, సుచేంద్ర, గంగాదేవి, వెంకన్న, రాజేశ్వర్, రమేష్, కిషన్, మురళి పాల్గొన్నారు.

# ముగ్గురు ద్విచక్ర వాహనాల దొంగల అరెస్టు



కబురు న్యూస్,నిజామాబాద్ క్రైమ్, జనవరి 27 :



వరుస బైక్ ల చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు నేరస్తులను పట్టుకున్నట్లు ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు. ఏసీపీ అందించిన వివరాల ప్రకారం తాడెం అనిల్ కుమార్, ద్యావంగుల సంతోష్,వొల్లెపు గోపి లు మద్యం కు బానిసలై,జల్సాలకు పోయి నగరం లో వరుస బైక్ ల దొంగతనాలకు పాల్పడుతున్నారని, పాలిటెక్నీక్ కళాశాల ముందు పార్క్ చేసిన బైకు దొంగతనం కావడంతో ఫిర్యాదు దారుడు మూడో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో కంటేశ్వర్ ప్రాంతంలో మూడో పోలీస్ స్టేషన్ ఎస్సై హరిబాబు,సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి వారిని చూసి బైకు పై పారిపోతుండగా పట్టుకొని విచారించగా సదరు వ్యక్తి చెవిటి,మూగ కావడంతో సైగల ద్వారా వివరాలు అడగగా జల్సాల కోసం తాను బైక్ లు దొంగతనం చేస్తున్నట్లు ఒప్పుకున్నాడని తెలిపారు. దొంగలను పట్టుకోవడంలో చాకచక్యం ప్రదర్శించిన సిఐ,ఎస్సై హరిబాబు,సిబ్బందిలను అభినందించి రివార్డు కొరకు సిపి కి నివేదిస్తామన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్, జనవరి 27 :

వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి చికిత్స చేసుకున్న బాధితులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయ నిధి ద్వారా 103మందికి 29,64,524 రూపాల విలువ గల చెక్కులు అందించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు ఎక్కువ మొత్తం సీఎంఆర్ఎఫ్ చెక్కులు అర్బన్ నియోజకవర్గనికి రావడం



జరిగిందని అన్నారు ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి సెక్రటరేట్ కి పంపించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అప్లై చేసుకున్న మొత్తంలో 15%, 20% మాత్రమే చెల్లిస్తుందని లక్షల్లో ఖర్చు ఉంటే 15వేలు, 20వేలు ఇస్తే సామాన్యులకు చికిత్స ఖర్చు ఆర్థిక భారంగా మారుతుందని అన్నారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో సీఎంఆర్ఎఫ్ అప్లై చేసుకున్న మొత్తంలో 50% ప్రభుత్వం చెల్లించేలే డిమాండ్ చేస్తానని తెలియజేసారు. గత ఎమ్మెల్యే హయాంలో సంవత్సరాలు గసిన చెక్కులు రాలేదని ఇప్పుడు అప్లై చేసుకున్న 3 నెలలో చెక్కులు వచ్చేలా కృషి చేసిన ఎమ్మెల్యే కి లబ్ధిదారులు అందరు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు,మండల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన పోచారం, కాసుల

కబురు న్యూస్ బాన్సువాడ జనవరి 27

బాన్సువాడ నియోజకవర్గంలోని బాన్సువాడ, నసురుల్లాబాద్, మోస్రా మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు సోమవారం రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ తో కలిసి





చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల వివాహం కోసం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు ఎంతో దోహదపడుతున్నాయన్నారు. 181 మంది లబ్ధిదారులకు18120996 రూపాయలు లబ్ధి చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, మార్కెట్ కమిటీ చైర్మన్లు సురేష్ బాబా, శ్యామల శ్రీనివాస్, తహసిల్దార్లు వరప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, వైస్ చైర్మన్ కొత్తిమీరకర్ లక్ష్మణ్, నాయకులు అంజిరెడ్డి, మోహన్ నాయక్, నరసన్న చారి, శ్రవణ్, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నాటి కన్నీటి గాథలు..

## ఇచ్చిన ప్రతి హామీ గుర్తున్నాయ్: నారా లోకేశ్

» యువగళం పాదయాత్ర తనకు జీవితకాలం గుర్తుండిపోయే అరుదైన జ్ఞాపకమని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

» ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు.

» "నియంతృత్వాన్ని, నిర్బంధాలను దాటుకొని రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాలు, 97 నియోజకవర్గాలు, 2,097 గ్రామాలు మీదుగా 226 రోజుల పాటు 3,132 కిలోమీటర్లు సాగిన చరిత్రాత్మక యువగళం పాదయాత్ర మొదలై నేటికి

కబురు న్యూస్ అమరావతిజనవరి 27:

నాటి పాలకులు దీన్ని ఆపేందుకు చేయని ప్రయత్నం లేదు. మైక్ వెహికల్ సీజ్ చేయడం నుంచి యువగళం వాలంటీర్లను అరెస్టు చేయడం వరకూ అనేక విధాలుగా ఇబ్బందులు పెట్టారు.

నాటి పాలకులు ఎన్ని అడ్డంకులు పెట్టినా ప్రజలు చూపించిన ప్రేమ నన్ను మరింత దృఢంగా మార్చింది. పాదయాత్ర ప్రతి అడుగులో ప్రజల కష్టాలు చూశాను, ఆరోజు చూసిన కన్నీటి గాథలు నేటికీ గుర్తున్నాయి. ఇచ్చిన ప్రతి హామీ గుర్తుంది. ప్రజల ఆకాంక్షకు తగ్గట్టుగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది. హామీలు అన్ని క్రమపద్ధతిలో అమలు చేస్తున్నాం. యువగళం పాదయాత్రలో ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగమైన ప్రతి ఒక్కరికీ, నన్ను ఆదరించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు" అని లోకేశ్ పోస్టు పెట్టారు.

యువగళం.. రాజకీయ ముఖచిత్రాన్ని మార్చివేసింది: మంత్రి నారాయణ అరాచక పాలన అంతానికి లోకేశ్ పాదయాత్ర నాంది పలికిందని మంత్రి నారాయణ అన్నారు. యువగళం పాదయాత్రతో రాజకీయ ముఖచిత్రాన్ని మార్చివేశారన్నారు.



తెదేపా కేంద్ర కార్యాలయంలో వేడుకలుయువగళానికి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. నేతలు, కార్యకర్తలు కేక్ కట్ చేసి, టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. లోకేశ్ పాదయాత్ర ప్రజలకు ఒక భరోసా కల్పించిందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి అన్నారు. పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టునే పనిలోనే లోకేశ్ ఉన్నారని ఏపీ ఫైబర్‌నెట్ ఛైర్మన్ జీవీరెడ్డి అన్నారు. కార్యకర్తలకు తానున్నానని భరోసా ఇస్తున్నారని చెప్పారు. లోకేశ్ పాదయాత్రతో వైకాపా నేతలకు వణుకు పుట్టిందని నాదెండ్ల బ్రహ్మం అన్నారు.

# కండువా మార్చేది లేదు స్వతంత్రంగానే కొనసాగుతా

## టీయుడబ్ల్యూజే మీట్ ది ప్రెస్ లో మంద కృష్ణ మాదిగ వెల్లడి...








**కబురు న్యూస్,హైదరాబాద్, జనవరి 27 :**

వర్గీకరణను జీర్ణించుకోలేక పోతున్న కొన్ని శక్తులు పథకం ప్రకారం తనపై రాజకీయ ముద్ర మోపి, లక్షలాది మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తున్నారని, వర్గీకరణ అమలయ్యేంత వరకు తాను పోరాడుతూనే ఉంటానని, భవిష్యత్తులో కూడా ఏ రాజకీయ పార్టీ కండువా కప్పుకునేది లేదని, స్వతంత్రంగానే తన కార్యకలాపాలు కొనసాగిస్తానని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితీ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ స్పష్టం చేశారు. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియుడబ్ల్యూజె) ఆధ్వర్యంలో సోమవారం 'లక్ష డప్పులు - వేల గొంతుల' కార్యక్రమంపై మీట్ ది ప్రెస్ నిర్వహించారు. టియుడబ్ల్యూజె అధ్యక్షులు కె.విరాహత్ అలీ మీట్ ది ప్రెస్ కు సమన్వయ కర్తగా వ్యవహారించగా ,టియుడబ్ల్యూజె ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు మందకృష్ణమాదిగ సమాధానమిచ్చారు.

సుప్రీం కోర్టు తీర్పును కూడా రాష్ట్రంలో గౌరవించక పోవడం విచారకరమన్నారు. ఎస్ సి వర్గికరణను అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారన్నారు. వర్గీకరణను అమలు చేసేందుకు ప్రత్యేకంగా ఆర్డినెన్స్ తీసుకొచ్చి, దేశంలోనే తెలంగాణ మొట్టమొదలుగా అమలు చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వర్గీకరణను అమలు చేయకుండా కాంగ్రెస్ మాల సామాజికవర్గం ప్రజా ప్రతినిధులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ను శాసిస్తున్న మాల సామాజిక వర్గం వత్తిళ్లకు తలొగ్గిన సిఎం రేవంత్ రెడ్డి వర్గీకరణను అమలు చేయడం లేదన్నారు. అందుకే హైదరాబాద్ ఫిబ్రవరి 7వ తేదీన 'లక్ష డప్పులు - వేల గొంతుల' సాంస్కృతిక కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు.

గత సంవత్సరం ఆగస్టు 1వ తేదీన సుప్రీం కోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పునిచ్చిందని, నాలుగు నెలల 26 రోజులు గడుస్తున్న రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వర్గీకరణను అమలు చేయడం లేదని మంద కృష్ణ మాదిగ ఆరోపించారు. అందరికంటే ముందే తెలంగాణలో అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన సిఎం రేవంత్ రెడ్డి వెనక్కి తగ్గారన్నారు. వర్గీకరణను చేయకుండానే ఉద్యోగ నోటీఫికేషన్లను జారీ చేస్తున్నారని, గ్రూప్ -1, 2, 3 అమలు భర్తీ చేసేందుకు రంగం సిద్దం చేశారన్నారు. వర్గీకరణ జరగకుండానే ఇప్పటికే టీచర్ పోస్టులు భర్తీ చేశారన్నారు. ఈ మూడు మాటాలకు రేవంత్ రెడ్డి కట్టుబడి ఉంటే తాము రోడ్డు ఎక్కాల్సిన అవసరం ఉండేదికాదన్నారు. అందుకే తాము సాంస్కృతిక, వాయిద్యా ఉద్యమాన్ని చేపడుతున్నామని వివరించారు. వర్గీకరణపై సమాజం ఎటువైపు ఉండాలనే అంశంపై ప్రస్తుతం చర్చ జరుగుతుందన్నారు. సమాజమంతా వర్గీకరణ న్యాయమైందని, వర్గీకరణకే మద్దతు ఇస్తుందని తెలిపారు. ఎస్సిల జాబితాలో 59 కూలాలు ఉంటే, 58 కులాలు వర్గీకరణకు అనుకూలంగా ఉన్నాయన్నారు. వర్గీకరణ న్యాయమైనదే అనే విషయాన్ని అనేక కమిషన్లు తమ నివేదికలు సమర్పించాయన్నారు. తెలంగాణలో అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా వర్గీకరణకు మద్దతు ఇచ్చాయని, దేశంలో మెజారిటీ పార్టీలు వర్గీకరణకు మద్దతు ఇస్తున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో బిఆర్ఎస్ , కాంగ్రెస్, టిడిపి ఎంఎల్ఎలు మద్దతు ఇచ్చారన్నారు. జాతీయ స్థాయిలో జెడిఎస్, ఆప్, శివసేన, లాలు ప్రసాద్ యాదవ్ పార్టీలు మద్దతు ఇచ్చాయని తెలిపారు. వర్గీకరణపై 1999లో రాష్ట్రపతి అభిప్రాయం కోరిందని, అప్పటి రాష్ట్రపతి కె.ఆర్.నారాయణన్ వర్గీకరణ అమలు చేయాలని స్పష్టం చేశారన్నారు. యుపిఏ ప్రభుత్వ హయంలో ఉషామేహ్రా కమిషన్ ఏర్పాటు చేశారని, ఉమ్మడి రాష్ట్రంలో నాలుగేళ్లు వర్గీకరణ అమలు జరిగిందని వివరించారు. వర్గీకరణకు వ్యతిరేకంగా సుప్రీం తీర్పు వచ్చిన 24 గంటల్లోనే రద్దు చేయించారని, 1999లో నోటీఫికేషన్ వర్గీకరణ అమలు చేశారని అన్నారు. ఇప్పుడు అనుకూలంగా తీర్పు వచ్చి నాలుగు నెలల 26 రోజులవుతున్నప్పటికీ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రద్దు అయిన చట్టాన్ని పునరుద్దరించాలన్నారు.

వందల సంవత్సరాల క్రితమే డప్పులు ప్రజలకు సమాచారం అందవేశాయని మంద కృష్ణ మాదిగ అన్నారు. ఫిబ్రవరి 7న మాదిగల గుండె చప్పుళ్లు, కోట్లాది మంది ఆకాంక్షలు, కోట్ల గొంతుకలతో ప్రపంచంలోనే మొట్టమొదటి సాంస్కృతిక వాయిద్యా ఉద్యమానికి హైదరాబాద్ వేదిక కాబోతుందన్నారు. తాము గతంలో నిర్వహించిన అనేక పోరాట కార్యక్రమాలకు రేవంత్ రెడ్డి పాల్గొని సంఘీభావం ప్రకటించారని, రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక ఒక్క వ్యతిరేక ప్రకటన కూడా తాము ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ను శాసించే రెండు కుటుంబాలు రేవంత్ రెడ్డికి బ్రేకులు వేశాయని తెలిపారు.

ఒక మల్లు, మరోకటి వెంకట స్వామి కుటుంబం మాత్రమే బ్రేకులు వేస్తున్నాయని ఆరోపించారు. ఈ రెండు కుటుంబాలకు కాంగ్రెస్ లో మంచి పలుకుబడి ఉందన్నారు. కాంగ్రెస్ జాతీయ నేత కె.సి.వేణుగోపాల్ వర్గీకరణను అమలు చేయవద్దు అని చెప్పడంతోనే రేవంత్ రెడ్డి అమలు చేయడం లేదన్నారు. రాహుల్, మల్లికార్జున్ ఖర్గే తమ ఎన్నికల మేనిఫేస్టోలో వర్గీకరణకు అనుకూలమని ప్రకటించిన విషయాన్ని కృష్ణ మాదిగ గుర్తు చేశారు. గద్వాల్ సభలో రాహుల్ గాంధీ ప్రకటించారని, కాంగ్రెస్ జాతీయ కమిటీ ఆమోదం లేకుండానే ప్రకటించారా? అని ప్రశ్నించారు.

లేఖరాసి ఊరుకున్నారమో..

పద్మ అవార్డులు తనకు ప్రకటించడం పట్ల సిఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారన్నారు. కానీ తాము పంపించిన జాబితాలో ఎవ్వరికీ రాలేదని అన్నారని మంద కృష్ణ అన్నారు. మాల సామాజిక వర్గానికి చెందిన గద్దర్, అదేశ్రీ, గొరటి వెంకన్న లాంటి వారి పేర్లతో జాబితా పంపించారని, కేవలం లేఖరాసి ఊరుకున్నారమోనని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. పద్మ అవార్డులు ఇవ్వాల్సిన వ్యక్తుల ప్రతిభ గురించి కేంద్రానికి చెప్పి ఇప్పించాల్సిందని చెప్పారు. మాదిగ రిజర్వేషన్ పాటు సామాజిక ఉద్యమాలు నడిపిన నేపథ్యం తనకు ఉందన్నారు. ఆరోగ్యశ్రీ, వికలాంగుల పెన్షన్ లాంటి సామాజిక మార్పులు తీసుకొచ్చిన చరిత్ర తనదని మందకృష్ణ మాదిగ అన్నారు.

# మున్సిపల్ పాలకవర్గం వేడుకోల సభ ముఖ్య అతిథులుగా ఎంపీ రఘునందన్ రావు ఎమ్మెల్యే సుందర్ లక్ష్మారెడ్డి.







**కబురు న్యూస్, దినపత్రిక మెదక్ నర్సాపూర్.**

మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో సోమవారం మున్సిపల్ పాలకవర్గం ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే సున్నిత లక్ష్మారెడ్డి, మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాలకవర్గం సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించి మెమొంటోలు అందజేశారు. ఐదు సంవత్సరాలు ప్రజలకు అందించిన సేవలను అభినందించారు. ఔటర్ రింగ్ రోడ్ నుంచి మెదక్ జిల్లా కేంద్రం వరకు 765 డి జాతీయ రహదారిని 4 వరుసల రహదారిగా మార్చేందుకు కృషి చేస్తానని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. నర్సాపూర్ మున్సిపల్ పాలకవర్గం ఆత్మీయ వేడుకలు సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరిగి ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని, రోడ్డు విస్తరణ చేసి ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

# హామీలను అమలు చేయలేని కాంగ్రెస్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన రేషన్ కార్డులలో నరేంద్ర మోడీ లేకపోతే ఆందోళన తప్పదు

– బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్

**కబురు న్యూస్, జమ్మికుంట జనవరి 27 :**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసి సంవత్సరం కాలం అయిపోయిన తర్వాత కూడా వారు ఇచ్చిన 6 హామీలను అమలు చేయకుండా , తెలంగాణకు కేంద్రం అనేక పథకాలు ఇస్తున్నప్పటికీ వాటిని కేంద్రం ఇస్తున్నట్లు చెప్పకుండా , కేవలం కాంగ్రెస్ పార్టీ సొంత డబ్బాతో కాలయాపన చేస్తున్నదని , ఇంతవరకు తెలంగాణలో కేంద్రం ఇచ్చే నిధులు కాకుండా వారు ఎలాంటి అభివృద్ధి చేయని ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో తోపాటు నూతన రేషన్ కార్డులలో నరేంద్ర మోడీ ఫోటో ను పెట్టి కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు చేయాలని జమ్మికుంట మండల బిజెపి అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, జమ్మికుంట మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# విద్యతోనే సమాజ పురోభివృద్ధి సాధ్యం....

– ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...

**కబురు న్యూస్, శంకరపట్నం జనవరి 27**





విద్యతోనే సమాజ పురోభివృద్ధి సాధ్యపడుతుందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం మానకొండూర్ నియోజకవర్గ పరిధిలోని ఇల్లంతకుంట మండల కేంద్రంలోగల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కేజీబీవీ లో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు తో కలిసి పదవ తరగతి విద్యార్థినులకు అన్ అకాడమిక్ ఎడ్యుకేషన్ క్లాసులను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వ్యక్తిగత అభివృద్ధికి, సమాజ పురోభివృద్ధికి విద్యమాత్రమే మార్గదర్శిగా నిలుస్తుందన్నారు. విద్యారంగంలో మహిళలకు సాధికారత లేకుంటే దేశం సమగ్ర అభివృద్ధిని సాధించబోదని ఆయన స్పష్టం చేశారు. అందుకే మహిళలు చదువుల్లో రాణించాలన్నారు. బాలికలు విద్యార్థినులకు విద్యతోపాటు జీవన నైపుణ్యాలు, సమస్యల పరిష్కార పద్ధతులు నేర్పించే ఈ ప్రత్యేక తరగతులు విద్యార్థినుల భవిష్యత్తుకు బలమైన పునాది అవుతాయని ఆయన తెలిపారు. అంతేకాకుండా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విద్యార్థినులకు విద్యాబోధన చేసి సమర్థత, ఆత్మవిశ్వాసాన్ని ఎలా మెరుగుపరచుకోవాలో వివరించారు.

సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ, ప్రత్యేక విద్యా కార్యక్రమాలు కేవలం విద్యార్థినుల చదువుని మెరుగుపరచడమే కాకుండా, వారిలో సృజనాత్మకత, నిర్ణయాత్మక శక్తిని పెంచుతాయన్నారు. విద్యార్థినులు ప్రతి స్పందించిన తీరును చూసి కలెక్టర్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకున్న చందుర్తి డిప్యూటీ తాహసిల్దార్ కె శ్రీలత

**కబురు న్యూస్, సిరిసిల్ల జనవరి 27**

రాజన్న సిరిసిల్ల జిల్లా జనవరి 27 : చందుర్తి మండలం లోని తాహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్న కే శ్రీలతకు ఆదివారం 26 గణతంత్ర దినోత్సవం రోజున పోలీస్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజాన్ చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు ప్రశంస పత్రం అందుకున్నారు ఈ స్పూర్తితో మరింత సేవ చేయాలని సూచించారు.

# గ్రామాల అభివృద్ధిలో రహదారులే కీలకం..

– భూమి పూజ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ...

**కబురు న్యూస్,శంకరపట్నం జనవరి 27**

గ్రామాల అభివృద్ధిలో రహదారులు కీలక పాత్ర పోషిస్తాయని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారు పేర్కొన్నారు. సోమవారం ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరు, కందికట్కూర్, కిష్టారావుపల్లి, వల్లంపట్ల, అనంతారం, ఇల్లంతకుంట, ముస్కానిపేట, సోమారంపేట, అనంతగిరి, దాచారం గ్రామాల్లో ?1.86 కోట్ల ఉపాధి హామీ నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా ప్రజల జీవిత ప్రమాణాలను పెంచడమే తన ధ్యేయం అని తెలిపారు. రోడ్ల నిర్మాణం పూర్తి అయితే ప్రజల ప్రయాణం సులభతరం అవుతుందని, గ్రామీణ ఆర్థిక కార్యకలాపాలు వేగవంతమవుతాయని వివరించారు. ప్రధాన రోడ్ల నుంచి గ్రామాలకు లింక్ రోడ్లు, అప్రోచ్ రోడ్లను నిర్మించేందుకు ప్రాధాన్యతనిస్తూ పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. వివిధ గ్రామాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులు వేగంగా పూర్తవుతుండటంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాల్లో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బి. రాఘవ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు పసుల వెంకటి, అంతగిరి వినయ్ కుమార్, వీరేశం, సురేందర్ రెడ్డి, నర్సింహారెడ్డి, సత్తవ్వ, కరుణాకర్ రెడ్డి, సంబంధిత అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లద్నాపూర్ గ్రామ భూనిర్వాసితులు వెంటనే ఖాళీ చేయాలి

**కబురు న్యూస్, రామగిరి జనవరి 27**

రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలో 104 ఎకరాల భూసేకరణ పూర్తి కాగా, దీనికి సంబంధించి 2015 సంవత్సరంలో ఇచ్చిన అవార్డు ప్రకారం సంబంధిత భూ సేకరణ అధికారి ద్వారా భూనిర్వాసితులకు చెల్లించిన 90 కోట్ల రూపాయల పరిహారంతో పాటు, 2020 సంవత్సరంలో ఆర్ అండ్ ఆర్ చట్ట ప్రకారం రావాల్సిన 55 కోట్ల రూపాయలు, గృహ నిర్మాణయోగ్యమైన ప్లాట్లను కూడా వారికి కేటాయించడం జరిగిందని రామగుండం-3 ఏరియా ఎస్టేట్స్ విభాగాధిపతి కె.ఐలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి ప్రాజెక్ట్ విస్తరణ ప్రక్రియలో భాగంగా చేపడుతున్న బ్లాస్టింగ్, తదితర పనుల వలన సమీపంలో ఉన్న గృహాలకు ప్రమాదం పొంచి ఉన్నందున, అంతేకాకుండా గత కొద్ది రోజుల క్రితం సంభవించిన భూప్రకంపనల వలన ఏర్పడిన పగుళ్లతో కూడా ప్రమాదం పొంచి ఉన్నందున

కబురు
KABURU TELUGU DAILY
మంగళవారం జనవరి 28 2025

# గాయంతో న్యూజిలాండ్‌కు బుమ్రా..
# సిరాజ్ ఛాంపియన్స్ ట్రోఫీ ఆశలు సజీవం



**కబురు క్రీడలు జనవరి 27:**
వచ్చే నెలలో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా స్టార్ సాఫ్ట్ బౌలర్ జస్ప్రీత్ బౌలర్ ఆడతాడా లేదా అనే విషయంపై సస్పెన్స్ కొనసాగుతుంది. ప్రస్తుతం వస్తున్న రిపోర్ట్స్ ప్రకారం ఈ మెగా టోర్నీకి బుమ్రా దూరమయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. బుమ్రాను ఆడించాలా వద్దా అనే విషయంలో బీసీసీఐతో పాటు భారత జట్టు మేనేజ్‌మెంట్‌కు ఎటూ తేల్చుకోలేకపోతుంది. బుమ్రా ఇంకా 100 శాతం ఫిట్ నెస్ సాధించలేదని తెలుస్తుంది. బుమ్రా ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ముందు న్యూజిలాండ్‌కు వెళ్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. బీసీసీఐ వైద్య బృందం ప్రస్తుతం న్యూజిలాండ్‌కు చెందిన ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రోవాన్ స్కౌటెన్‌తో చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. ఛాంపియన్స్ ట్రోఫీ సమయానికల్లా బుమ్రా కోలుకోవడం అద్భుతమే అవుతుంది. ఇంగ్లండ్‌తో జరిగే మొదటి రెండు వన్డేలకు బుమ్రా దూరం కానున్నాడు.  ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు మూడో వన్డేలో బుమ్రాను ఆడించే ఉద్దేశ్యంలో ఉన్నారు. అయితే బుమ్రా గాయం తీవ్రత ఎక్కువగా ఉండడంతో అలా జరగడానికి అవకాశం లేదని తెలుస్తుంది.సెలెక్టర్లు ఫిబ్రవరి 11 వరకు జట్టులో మార్పులు చేయవచ్చు. ఆ సమయానికి కోలుకోలేకపోతే బుమ్రా స్థానంలో మరొకరిని ఎంపిక చేసే పనిలో బీసీసీఐ ఉన్నట్టు సమాచారం. ఒకవేళ గాయం కారణంగా బుమ్రా ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమైతే అతని స్థానంలో ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ లేదా హర్షిత్ రాణాలలో ఒకరిని ఎంపిక చేయవచ్చు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ప్రకటించిన భారత జట్టులో సిరాజ్ కు చోటు దక్కని విషయం తెలిసిందే.



# ఐసీసీ మహిళా వన్డే క్రికెటర్ ఆఫ్ ద ఇయర్‌గా స్మృతి మంధాన



**కబురు క్రీడలు జనవరి 27:**
ఐసీసీ మహిళా వన్డే క్రికెటర్ ఆఫ్ ద ఇయర్‌గా స్మృతి మంధాన 2024 ఏడాదికిగాను ఐసీసీ మహిళా వన్డే క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డును టీమిండియా ఓపెనర్ స్మృతి మంధాన గెలుచుకుంది. అలాగే, 'ఉమెన్స్ టీ20 ఆల్‌స్టార్ ఎలెవన్ టీమ్'కూ ఎంపికైంది. 2024 వన్డేల్లో మంధాన అత్యుత్తమ ప్రదర్శన కనబర్చింది. జూన్‌లో దక్షిణాఫ్రికాపై మూడు వన్డేల సిరీస్ ను 3-0 తో గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషించింది. ఈ సిరీస్ లో వరుసగా రెండు సెంచరీలు బాదింది. 2024లో మొత్తం 13 ఇన్నింగ్స్‌ల్లో 747 పరుగులు చేసి 2024 క్యాలెండర్ ఇయర్ లో అత్యధిక పరుగులు చేసిన మహిళగా నిలిచింది. 2024 వన్డేల్లో మంధాన యావరేజ్ 57.86 కాగా.. ఆమె స్ట్రైక్ రేట్ 95.15గా ఉంది. లారా వోల్వార్ట్ (697), టామీ బ్యూమాంట్ (554), వరుసగా రెండు, మూడు, నాలుగు స్థానాల్లో నిలిచారు. గత ఏడాది ఆస్ట్రేలియా మహిళలతో జరిగిన మూడో వన్డేలో భారత మహిళా బ్యాటర్ స్మృతి మంధాన (105) సెంచరీతో అలరించింది. ఈ శతకంతో మంధాన పలు రికార్డులు బద్దలు కొట్టింది. మహిళల వన్డేల్లో ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక సెంచరీలు చేసిన క్రీడాకారిణిగా ఆల్‌టైమ్ రికార్డు నెలకొల్పింది. అంతేకాదు, ఆస్ట్రేలియన్లపై రెండు సెంచరీలు చేసిన తొలి భారత మహిళా క్రికెటర్ గా రికార్డు సృష్టించింది.

# ఆఫ్ఘనిస్తాన్‌కు టెస్ట్ హోదా అవసరమా..?
# ఐసీసీకి ఆస్ట్రేలియా దిగ్గజం సూటి ప్రశ్న

**కబురు క్రీడలు జనవరి 27:**
అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ అసోసియేట్ దేశాలకు టెస్ట్ హోదా ఇవ్వడంపై ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ ఇయాన్ చాపెల్ సంతృప్తిగా లేనట్టు కనిపిస్తుంది. అసోసియేట్ దేశాలకు టెస్ట్ హోదా అవసరం లేదని ఆయన పరోక్షంగా తన అభిప్రాయాన్ని తెలిపాడు. ఒక దేశానికి టెస్ట్ హోదా ఇవ్వడానికి ముందు నిర్దిష్ట ప్రమాణాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని చాపెల్ అన్నాడు. "ప్రస్తుతం తాలిబాన్ పాలనలో ఉన్న తమ దేశంలో ఆఫ్ఘనిస్థాన్ టెస్ట్ సిరీస్‌లకు ఆతిథ్యమివ్వగలదా..? అదేవిధంగా ఐర్లాండ్‌లో తగినంత టెస్ట్-స్టాండర్డ్ స్టేడియాలు ఉన్నాయా..? అని ఈ ఆసీస్ దిగ్గజం ఐసీసీని ప్రశ్నించాడు. ప్రస్తుతం ఆఫ్ఘనిస్తాన్ దేశంలో తాలిబన్లు రాజ్యమేలుతున్నారు. అలాంటప్పుడు ఆ దేశానికి ఐసీసీ టెస్ట్ హోదా ఎందుకు ఇచ్చారు. అసోసియేట్ దేశాలకు ఏ సహేతుకమైన ప్రమాణాలను పాటించకుండా టెస్ట్ హోదా ఇచ్చారు". అని చాపెల్ ఆందోళన వ్యక్తం చేశాడు. ఒక జట్టు ఎన్నో సంవత్సరాలుగా ఉన్నత ఆట కొనసాగిస్తే టెస్ట్ హోదాకు ఆజట్టు అర్హత సాధిస్తుందని.. ఇటీవలి టెస్ట్ నియమించిన దేశాలకు అలాంటి అత్యున్నత ఆట ప్రదర్శిందని నేను అనుకోవట్లేదని చాపెల్ తన అసంతృప్తిని వ్యక్తం చేశాడు. భారత్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియాకు వలన టెస్ట్ క్రికెట్ కు ప్రయోజనం  కలుగుతుందని ఆయన అన్నారు.  చేకూరుస్తాయని అతను పేర్కొన్నాడు. ఆఫ్ఘనిస్తాన్, ఐర్లాండ్‌లకు 2018లో టెస్ట్ హోదా లభించింది. ఇప్పటివరకు ఆఫ్ఘనిస్తాన్ 11 టెస్ట్ మ్యాచ్ లు ఆడి నాలుగు గెలిచింది. మరోవైపు ఐర్లాండ్ 9 టెస్ట్ మ్యాచ్ లు ఆడి రెండు గెలిచింది.





# ఓటీటీలోకి 'పుష్ప 2'

కబురు సినిమా జనవరి 27:




గతేడాది డిసెంబర్ 05న థియేటర్లలో విడుదలైన 'పుష్ప 2' సినిమా ఇండియన్ సినిమా ఇండస్ట్రీ రికార్డులను తిరగరాసేసింది. మొదటి రోజు నుంచే బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకున్న ఈ మూవీ ఇప్పటివరకు రూ. 1890 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. తద్వారా దంగల్ తర్వాత అత్యధిక కలెక్షన్లు రాబట్టిన భారతీయ సినిమాగా రికార్డుల కెక్కింది. ఇటీవలే రిలీజ్ చేసిన పుష్ప 2 రీలోడెడ్ వెర్షన్ కు కూడా ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. కొత్త సీన్లను చూడడానికే ఆడియెన్స్ థియేటర్లకు పరుగులు తీస్తున్నారు. దీంతో చాలా చోట్ల ఇప్పటికీ పుష్ప 2 థియేటర్లు ప్రేక్షకులతో కళకళలాడుతున్నాయి. ఇదిలా ఉంటే పుష్ప 2 సినిమా థియేటర్లలో రిలీజై దాదాపు రెండు నెలలు కావస్తోంది. దీంతో ఈ బ్లాక్ బస్టర్ మూవీని ఎప్పుడెప్పుడు ఓటీటీలో చూద్దామా? అని చాలామంది వేయికళ్లతో ఎదురు చూస్తున్నారు. ఇప్పుడీ నిరీక్షణకు తెర పడనుంది. మరో మూడు రోజుల్లో అల్లు అర్జున్ సినిమా ఓటీటీలోకి రానుంది. పుష్ప 2 సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ఓటీటీ దిగ్గజం నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. థియేటర్లలో విడుదల అయిన 56 రోజుల తర్వాతే డిజిటల్ స్ట్రీమింగ్ అవుతుందని ఇదివరకే ప్రకటించారు. ఇందుకు తగ్గట్టుగానే 'పుష్ప2: ది రూల్' ఓటీటీ విడుదలకు సిద్ధమైంది. అభిమానులను సర్‌ప్రైజ్ చేస్తూ రీలోడెడ్ వెర్షన్‌ను డిజిటల్ ప్రేక్షకులను అలరించేందుకు వచ్చేస్తుంది. జనవరి 30 నుంచి నెట్‌ఫ్లిక్స్ లో పుష్ప 2 స్ట్రీమింగ్ కు రానుంది. ఈ మేరకు పుష్ప 2 రీలోడెడ్ వర్షన్ గురువారం రిలీజ్ కానున్నట్లు నెట్ ఫ్లిక్స్ యాప్‌లో చూపిస్తోంది. కాగా డిసెంబరు 5న 3 గంటలా 20 నిమిషాల నిడివితో విడుదలైన 'పుష్ప2'కు అదనంగా మరో 20 నిమిషాల సన్నివేశాలను జత చేశారు. దీంతో సినిమా నిడివి దాదాపు 3 గంటల 40 నిమిషాలకు పెరిగింది. ఇప్పుడు ఓటీటీ వెర్షన్‌ను కూడా ఇదే రన్ టైమ్ తో స్ట్రీమింగ్ చేయనున్నారు. తెలుగు తో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో నూ పుష్ప 2 స్ట్రీమింగ్ కానుంది.

# అందంతో కట్టిపడేస్తున్న ఈషారెబ్బ

కబురు సినిమా జనవరి 27:

నెట్టింట్లో ఎప్పుడూ తన గ్లామర్ ఫొటోలతో రచ్చ చేసే ముద్దుగుమ్మల్లో ముందు వరసలో ఉంటుంది బ్యూటీ ఈషా రెబ్బ.ఈ బ్యూటీ అంతక ముందు తర్వాత అనే సినిమాతో తెలుగ చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టింది. అయితే ఈ బ్యూటీకి అవకాశాలు మాత్రం తక్కువే అని చెప్పాలి. అందం, అభినయం ఎంత ఉన్నా, అవకాశాల్లో మాత్రం చివరి ప్లేస్‌లో ఉంటుంది. ఈ అందాల తార. ఎప్పుడూ మంచి అవకాశాల కోసం పోరాటం చేస్తూనే ఉంటుంది. ఇక ఈ బ్యూటీ ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన గ్లామర్‌తో కుర్రకారుకు పిచ్చెక్కిస్తుంటుంది. తాజాగా ఈముద్దుగుమ్మ ఇన్ స్టాగ్రామ్‌లో చీరకట్టులో ఉన్న ఫొటోలను షేర్ చేసింది. ఇందులో ఈషా స్లీవ్ లెస్ జాకెట్ ధరించి, చీరలో చాలా అందంగా కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెటిజన్స్‌ను తెగ ఆకట్టుకుంటున్నాయి.



# వారి ప్రవర్తన బాగాలేదు : మంచులక్ష్మి

కబురు సినిమా జనవరి 27:

టాలీవుడ్ ప్రముఖ నటి మంచు లక్ష్మి ఇండిగో విమానాయాన సంస్థ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇండిగో సిబ్బంది చాలా దురుసుగా ప్రవర్తించారని మండిపడింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా వరుసగా పోస్టులు పెట్టిందామె. అంతేకాదు తన పోస్టులకు ఇండిగో సంస్థను కూడా ట్యాగ్ చేసింది.' నా లగేజ్ బ్యాగేజ్‌ను పక్కకు తోసేశారు. కనీసం నేను నా బ్యాగ్ ఓపెన్ చేసేందుకు కూడా పర్మిషన్ ఇవ్వలేదు. వాళ్లు చెప్పింది వినకపోతే నా బ్యాగును గోవాలోనే వదిలేస్తామన్నారు. ఇది చాలా దారుణం. ఇండిగో సిబ్బంది చాలా దురుసుగా ప్రవర్తించారు. ఇంకా పచ్చి నిజం మాట్లాడుకోవాలంటేవేధించారు. చివరకు నా లగేజీకి సెక్యూరిటీ ట్యాగ్ కూడా వేయలేదు. ఒకవేళ అందులో ఏదైనా వస్తువు మిస్ అయితే సంస్థ బాధ్యత తీసుకుంటుందా? ఇంత నిర్లక్ష్యంగా ఎయిర్‌లైన్స్‌ను ఎలా నడపగలుగుతున్నారు? అని వరుస ట్వీట్స్ చేసింది మంచు లక్ష్మి. అంతేకాదు తన బ్యాగుకు కనీసం లాక్ వేయలేదు, ట్యాగ్ కూడా వేయలేదని వీడియోలు సైతం అందులో షేర్ చేసింది. ప్రస్తుతం మంచు లక్ష్మి షేర్ చేసిన పోస్టులు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి. మరి వీటిపై ఇండిగో విమానయాన సంస్థ ఎలా స్పందిస్తుందో చూడాలి.



# ఛత్రపతి శివాజీ సినిమాను అడ్డుకుంటామని మంత్రి వార్నింగ్

కబురు సినిమా జనవరి 27:

భిన్నమైన సినిమాలను ఎంచుకుంటూ తన విలక్షణమైన నటనతో మంచి విజయాలను సొంతం చేసుకుంటున్నారు బాలీవుడ్ నటుడు నితిన్. గతేడాది సామ్ మానేక్‌షా బయోపిక్‌తో వచ్చి




హిట్ అందుకున్న ఈ హీరో తాజాగా మరో బయోపిక్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. టుడు విక్కీ కౌశల్ టైటిల్ రోల్ పోషిస్తున్న తాజా చిత్రం ఛావా. ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తుండగా.. మడాక్ ఫిల్మ్స్ పతాకం పై దినేశ్ విజన్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. మహారాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ పెద్ద కుమారుడు శంభాజీ మహరాజ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా రాబోతుండగా.. రష్మిక మందన్నా కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమా వాలంటైన్స్ డే కానుకగా.. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇప్పటికే ట్రైలర్‌ను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. అయితే ఈ సినిమా విడుదల దగ్గర పడుతున్న సమయంలో సినిమా విడుదలను అడ్డుకుంటామని వార్నింగ్ ఇచ్చాడు మహారాష్ట్ర మంత్రి ఉదయ్ సమంత్. ఈ సినిమా గురించి ఉదయ్ సమంత్ మాట్లాడుతూ.. ఛావాలో ఛత్రపతి శంభాజీ మహరాజ్ డ్యాన్స్ చేస్తున్నాడు. ఛత్రపతి డ్యాన్స్ ఎలా చేస్తాడు. దర్శకుడు ఈ భాగాన్ని కట్ చేయాలి. అనంతరం ఈ సినిమాను చరిత్రకారులకి, పండితులకి చూపించాలి.. వాళ్లు ఈ సినిమా చూసి అభ్యంతరాలు వ్యక్తం చేస్తే విడుదల చేయనివ్వబోం అంటూ చెప్పుకోచ్చాడు. కాగా దీనిపై చిత్రబృందం స్పందించాల్సి ఉంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఛత్రపతి శివాజీ మహరాజ్ మరణానంతరం మరాఠా సామ్రాజ్యానికి రాజుగా నియమితులవుతాడు అతడి కుమారుడు శంభాజీ మహరాజ్. అయితే శంభాజీని చంపి మరాఠాను దక్కించుకోవాలని చూస్తాడు మొగల్ చక్రవర్తి ఔరంగజేబు. ఈ క్రమంలోనే ఏం జరిగింది అనేది మూవీ స్టోరీ. చాలా రోజుల తర్వాత బాలీవుడ్ నుంచి హిస్టరీ బ్యాక్‌డ్రాప్‌లో సినిమా వస్తుండటంతో ఛావాపై భారీ అంచనాలు ఉన్నాయి.



# పెళ్లి తరువాత కూడా గ్లామర్‌తో రెచ్చగొడుతున్న శోభిత

కబురు సినిమా జనవరి 27:

అక్కినేని నాగచైతన్య సమంత డివోర్స్ తర్వాత, శోభితా దూళిపాళ్ల తెరపైకి వచ్చింది. వీరి విడాకుల అనంతరం ఈ బ్యూటీ పేరు సోషల్ మీడియాలో ఎప్పుడూ వైరల్ అవుతూనే వచ్చింది. చైతూ, శోభితా ప్రేమలో ఉన్నారంటూ అనేక వార్తలు వచ్చాయి.ఇక వీటన్నింటి మధ్య ఆ వార్తలనే నిజం చేస్తూ నాగచైతన్య, శోభితను రెండో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే అక్కినేని కోడలిగా మారిన తర్వాత శోభిత అందం విషయంలో చాలా కేర్ తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. అంతే కాకుండా తన గ్లామర్ ఫొటోలతో నెట్టింట్లో తెగ రచ్చ చేస్తోంది.దీంతో ఏంటీ శోభితా సమంతను బీట్ చేయాలని చూస్తుందా ఏంటీ... నాగచైతన్యకు భార్య అయిన తర్వాత గ్లామర్ తో అందాల ట్రీట్ ఇస్తుంది అంటున్నారు కొందరు.మరికొందరేమో, సమంత గ్లామర్ ఫొటోలు షేర్ చేస్తే తప్పు పట్టారు, మరి ఇప్పుడు శోభితా చేసేది కరెక్ట్‌నే అక్కినేని కోడలు అయిన తర్వాత హద్దులు దాటి మరి గ్లామర్ అరాచకం సృష్టిస్తుంది. ఇదేంటి అంటూ ప్రశ్నిస్తున్నారు.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com